

KADILIMCHE VAARTHA Telugu daily

కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

బ్యూరో చీఫ్ జోడు రమేష్ కుమార్, కడప జిల్లా, అన్నమయ్య జిల్లా సంపుటి : 11 సంచిక : 267 శనివారం 26 సెప్టెంబర్ 2026 పేజీలు 8 వెల : 05

Published From Kadapa : Circulated at | Ananthapuram | Tirupati | Vishakapatnam | Tadepalligudem | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Vijayawada | Ongole | Chittore | Khammam | Hyderabad | Mahabubnagar

ఉత్తరాంధ్రలో వరద నష్టం

- వందల ఎకరాల్లో నీటమునిగిన పంటలు
- నిండుకుండలా జలాశయాలు
- తీవ్ర వాయుగుండం ప్రభావంతో 3-4 రోజులపాటు కురిసిన వర్షాలు
- ఉత్తరాంధ్ర కరవు తీర్చినా తీవ్ర నష్టాన్ని మిగిల్చాయి
- ప్రధానంగా చాలా చోట్ల రోడ్లు, వంతెనలు, కల్వర్టులు కొట్టుకుపోయాయి.



అమరావతి

తీవ్ర వాయుగుండం ప్రభావంతో 3-4 రోజులపాటు కురిసిన వర్షాలు ఉత్తరాంధ్ర కరవు తీర్చినా తీవ్ర నష్టాన్ని మిగిల్చాయి. ప్రధానంగా చాలా చోట్ల రోడ్లు, వంతెనలు, కల్వర్టులు కొట్టుకుపోయాయి. గాలి వానలు వందల ఎకరాల్లో పంటలను దెబ్బతీశాయి. ఏజెన్సీల్లో జలాశయాలు నిండుకుండల్లా మారగా గెడ్డలు ఇంకా పొంగిపొ ర్లుతూనే ఉన్నాయి. అల్లూరి సీతారామరాజు జిల్లాలో కురిసిన వర్షాల కు చాలా చోట్ల వంతెనలు, కల్వర్టులు కొట్టుకుపోయాయి. పాడేరు నుంచి జి.మాడుగుల మీదుగా చింతపల్లి వెళ్లే మార్గం కుంగి రాకపోక లు నిలిచాయి. వాగుల ఉద్ధృతికి జీ.కే వీధి, పాడేరు, ముంచంగిపుట్టు జి.మాడుగుల, పెదబయలు మండలాల్లో కొన్ని గ్రామాలకు బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. - మిగతా3లో

ఓటు బ్యాంక్ రాజకీయాలపై కాదు సామాజిక సంస్కరణలపై దృష్టి పెట్టండి

- కార్యకర్తలకు మోదీ పిలుపు
- 12 ఏళ్లలో దేశంలోని నగరాలు, గ్రామాల మధ్య అంతరం గణనీయంగా తగ్గిందన్న ప్రధాని
- గ్రామాల్లో మౌలిక సదుపాయాలు ఎంతో మెరుగుపడ్డాయని చెప్పిన నరేంద్ర మోదీ
- దేశంలో మహిళల్లో స్వయం సమృద్ధి కూడా పెరిగింది





ఐరాస పట్ల వారికి నిజమైన శ్రద్ధలేదు

- కేవలం దానిని వాడుకుంటున్నారు
- ఐక్యరాజ్యసమితిలో సంస్కరణలు వ్యతిరేకించే వారికి దాని పట్ల నిజమైన శ్రద్ధలేదు
- కేవలం వారు దానిని వాడుకుంటున్నారు
- భారత విదేశాంగ మంత్రి జైశంకర్ కీలక వ్యాఖ్యలు

నవంబర్ 1 నుంచి ఖరీఫ్ ధాన్యం సేకరణ




- రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్
- రాష్ట్రవ్యాప్తంగా 2,619 కొనుగోలు కేంద్రాలు
- వ్యవసాయ శాఖ అంచనాల ప్రకారం ఈ ఖరీఫ్‌లో దాదాపు 37 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని ప్రభుత్వం లక్ష్యం
- ఎల్‌నినో ప్రభావంతో ధాన్యం సేకరణ అంచనా తగ్గింది
- కల్లాల నుంచి మిల్లులకు ధాన్యం రవాణాకు 31 వేల వాహనాలు అందుబాటులో ఉంచుతాం.

పాకిస్థాన్‌కు నిద్ర పట్టనివ్వడం లేదు

- అంతర్జాతీయ ట్రేడ్ షో నాల్గో ఎడిషన్ కార్యక్రమంలో ప్రసంగించిన అమిత్ షా
- బీజేపీ ప్రభుత్వ హయాంలో యూపీలో పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణం ఏర్పడిందని వ్యాఖ్య
- బ్రహ్మోస్ క్షిపణుల ధాటికి పాకిస్థాన్ మొకరిల్లాల్సి వచ్చిందన్న షా



విఘ్నేశ్వరా వెళ్లి రావయ్యా



- గంగమ్మ ఒడికి చేరిన ఖైరతాబాద్ గణనాథుడు
- 11 రోజుల పాటు భక్తులతో విశేష పూజలందుకున్న ఖైరతాబాద్ గణనాథుడు గంగమ్మ ఒడికి చేరుకున్నాడు. వినాయక నిమజ్జన కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది
- ఈ మహాగణపతిని కడసారి దర్శించుకునేందుకు భక్తులు అశేషంగా తరలివచ్చారు.



బీజేపీ సాకులు చెప్పడం ఆపేయాలి

- 13 కోట్ల మంది ఓటర్ల పేర్లు తొలగించారు
- ఎస్ఐఆర్ వివాదంపై బీజేపీ సాకులు చెప్పడం ఆపేయాలి
- ఈ సమస్యను కేవలం ఒక రాజకీయ ఆరోపణగా కొట్టిపారేయలేం

అహ్మదాబాద్‌లో మంత్రి లోకేశ్

పెట్టుబడుల వేట



- వివిధ సంస్థల ప్రతినిధులతో వరుస భేటీలు
- గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో మంత్రి లోకేశ్ పెట్టుబడుల వేట కొనసాగిస్తున్నారు
- పెట్టుబడుల అవకాశాలపై ఏపీ ప్రతిపాదనలను పరిశీలిస్తామని ఆయా సంస్థల ప్రతినిధులు హామీ
- అహ్మదాబాద్ వేదికగా పారిశ్రామిక భాగస్వామ్యాలకు కొత్త బాట పడిం.
- కాకినాడలో బహుముఖ పారిశ్రామిక పార్కు

అమరావతి

గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో మంత్రి లోకేశ్ పెట్టుబడుల వేట కొనసాగిస్తున్నారు. అందులో భాగంగా పలువురు పారిశ్రామికవేత్తలతో భేటీ అయ్యారు. క్లీన్ ఎనర్జీ నుంచి ఫార్మా, ఇండస్ట్రియల్ పార్కులు, ఎడిబుల్ ఆయిల్స్, టైర్ల తయారీ వరకు ఏపీని కొత్త పెట్టుబడుల హబ్‌గా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని మంత్రి లోకేశ్ ప్రతిపాదించారు. టోరెంట్, వెల్స్‌పన్, గోకుల్ ఆగ్రోస్, చిరిపాల్ గ్రూపులతో జరిగిన వరుస భేటీల్లో భారీ విస్తరణలకు రాష్ట్రాన్ని ఎంచుకోవాలని ఆహ్వానించారు. పెట్టుబడుల అవకాశాలపై ఏపీ ప్రతిపాదనలను పరిశీలిస్తామని ఆయా సంస్థల ప్రతినిధులు హామీ ఇవ్వడంతో - మిగతా3లో

సహాయకచర్యలు వేగవంతం చేయాలి

- వరద ప్రభావిత ప్రాంతాల్లో మంత్రి అచ్చెన్నాయుడు పర్యటన
- భారీ వర్షాల ప్రభావిత ప్రాంతాల్లో సహాయక, పునరుద్ధరణ చర్యలను వేగవంతం చేయాలి
- ఉన్నతాధికారులు, పార్వతీపురం మన్యం, కోనసీమ, శ్రీకాకుళం జిల్లాల కలెక్టర్లతో టెలీకాన్ఫరెన్స్
- పొలాల్లో నిలిచిన వర్షపు నీటిని వెంటనే తొలగించేందుకు చర్యలు చేపట్టాలి.



ఉత్తరాంధ్రలో వరద నష్టం

-మొదటిపేజీ తరువాయి

ఏజెన్సీ ప్రజలు నిత్యావసరాల కోసం ప్రమాదకర ప్రయాణాలు చేసి. వాగులు దాటుతున్నారు. ముంచంగిపుట్టు మండలం కర్లపొదురు వాగు దాటుతూ ఓ వ్యక్తి కొట్టుకుపోతూ చివరకు కర్ర సాయంతో ఒడ్డుకు చేరుకున్నాడు. ఏజెన్సీలోని చాలా గ్రామాల్లో పంటలు నీటమునిగాయి. పోలవరం జిల్లా రంపచోడవరం ఏజెన్సీలో కొండ వాగులు పొంగి ప్రవహిస్తున్నాయి.

పందిరిమామిడి, రంప గ్రామాలకు వెళ్లే దారిలో వంతెనలపై నుంచి వరద ప్రవహిస్తుండటంతో రాకపోకలు నిలిచాయి. చింతపల్లి మండలం కుడుముసార పంచాయతీ బోడజువి ప్రాథమిక పాఠశాల గోడ కూలింది. సెలవు కావడం వల్ల ప్రమాదం తప్పింది. భూపతిపాలెం, ముసురుమిల్లి, మద్దిగడ్డ, సూరంపాలెం జలాశయాలు నిండుకుండలా మారాయి. రంపచోడవరం నుంచి మారేడుమిల్లి వెళ్లే ప్రధాన రహదారిలో భూపతిపాలెం జలాశయం వద్ద కొండ చరియలు విరిగిపడ్డాయి. ఆంధ్ర-ఒడిశా ఉమ్మడి నిర్వహణలోని డుడుమ జలాశయం రెండు గేట్లు ఎత్తి నీటిని విడుదల చేస్తున్నారు. జోలాపుట్ ప్రధాన జలాశయం నిండుకుండలా మారింది.

నేలకొరిగిన అరటి తోట

విజయనగరం జిల్లా అరసాడ వద్ద రాజాం-వంగర మండలాలకు వెళ్లే ప్రధాన రహదారి వరద ప్రవాహానికి కొట్టుకుపోయింది. 50 గ్రామాలకు రాకపోకలు నిలిచి అవస్థలు పడుతున్నారు. బొబ్బిలి నియోజకవర్గంలో వరి, మొక్కజొన్న, చెరుకు పంటలు నీటమునిగాయి. వేగావతి నది ఉద్ధృతికి పలుచోట్ల రాకపోకలు నిలిచాయి. బొబ్బిలి గిరిజన బాలికల సంక్షేమ హాస్టల్‌కు వెళ్లే దారి కోతకు గురై విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. తెర్లాం మండలంలో ముంపునకు గురైన పంటల్ని ఎమ్మెల్యే బేబి నాయన, చీపురుపల్లి నియోజకవర్గంలో నేలకొరిగిన అరటి తోటను ఎమ్మెల్యే కిమిడి కళావెంకట్రావు పరిశీలించారు. విజయనగరం జిల్లాలోని తోటపల్లి, మడ్డువలస జలాశయాల నుంచి నీటిని విడుదల చేయడంతో నాగావళి ఉగ్రరూపం దాల్చి నదీ పరివాహ గ్రామాల్ని చుట్టుముట్టింది. గంట్యాడ మండలం చంద్రంపేట-వసంత గ్రామాల మధ్య రహదారిపై ఉన్న బ్రిడ్జిపై నుంచి వరద ప్రవహిస్తోంది.

ఆక్రమణల్ని తొలగించి

పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండ మండలంలో 5 గ్రామాలు ముంపునకు గురయ్యాయి. అన్నవరం గ్రామానికి వెళ్లే



రోడ్డుపై 4 అడుగుల మేర వరద ప్రవహిస్తోంది. అధికారులు గ్రామస్తులకు ఆహార పొట్లాలు, తాగునీటి సరఫరా చేశారు. అన్నవరంలో నిండు గర్భిణీని ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలు ముందు జాగ్రత్తగా పాలకొండ ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. చెరుకుపల్లి గెడ్డ పొంగి సాలూరు ఆర్టీసీ కాంప్లెక్స్‌ను చుట్టుముట్టింది. సాలూరులో ముంపు ప్రాంతాలను మంత్రి సంధ్యారాణి పరిశీలించారు. కాలువలకు అడ్డుగా ఉన్న ఆక్రమణల్ని తొలగించి నీరు సజావుగా ప్రవహించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని 15 మండలాలకు గాను 10 మండలాల్లో ఖరీఫ్ పంటలు దెబ్బతిన్నాయి. వరి, పత్తి, మొక్కజొన్న పంటలు 11 వందల 91 హెక్టార్లలో నీట మునిగినట్లు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు.

వాగులు ఉప్పొంగడంతో

శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం నియోజకవర్గంలో వాగులు, గెడ్డలు ఉప్పొంగడంతో బహుదా నదికి వరద పోటెత్తింది. సుమారు 35 వేల క్యూసెక్కుల వరదను దిగువకు విడుదల చేశారు. లోతట్టు ప్రాంత ప్రజల్ని అధికారులు ముందస్తుగా పునరావాస శిబిరానికి తరలించారు. ఇన్నేసుపేట వద్ద పద్మనాభపురం గెడ్డ ఉద్ధృతికి పొలాలు నీటమునిగాయి. ఆమదాలవలస, బూర్జ, సరుబుజ్జిలి, పొందూరు మండలాల్లో నాగావళి, వంశధార నదులు ఉరకలేస్తున్నాయి.

వెయ్యికరాల పంట ముంపునకు

చెవ్వకులపేట, ఆనందపురం, పొన్నంపేట, తైలాడ, రామచంద్రపురం ప్రాంతాల్లో వెయ్యికరాల పంట ముంపునకు గురైంది. బూర్జ మండలంలోని పనుకుపర్తి, అల్లిన గ్రామాలను నాగావళి వరద చుట్టుముట్టింది. ఎమ్మెల్యే కూన రవి, కలెక్టర్, ఎస్పీ మహేశ్వర్‌రెడ్డి ముంపు గ్రామాల్లో పర్యటించి సహాయక చర్యలపై భరోసా ఇచ్చారు. వంశధార ప్రవాహం పెరగడంతో గొట్టా బ్యారేజీ వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు.

వాహనదారుల ఇక్కట్లు

గోస్తనీ గేట్ నుంచి విశాఖ వెళ్లే సర్వీస్ రోడ్డులో వర్షం నీరు నిలిచి వాహనదారులు ఇక్కట్లు పడ్డారు. విశాఖ జిల్లా గాజువాక, యారాడ సముద్ర తీరంలో వానలు, గాలుల ధాటికి వందల ఎకరాల్లో అరటి తోట నేలకొరిగింది. కొబ్బరి తోటలకూ తీవ్ర నష్టం వాటిల్లింది. అనకాపల్లి జిల్లా పాయకరావుపేటలో తాండవ నదికి వరద పోటెత్తుతోంది.

అహ్మదాబాద్‌లో మంత్రి లోకేశ్ పెట్టుబడుల వేట

-మొదటిపేజీ తరువాయి

అహ్మదాబాద్ వేదికగా పారిశ్రామిక భాగస్వామ్యాలకు కొత్త బాట పడింది.

అహ్మదాబాద్ పర్యటనలో భాగంగా మంత్రి నారా లోకేశ్ వివిధ సంస్థల ప్రతినిధులతో వరుస భేటీలు నిర్వహిస్తూ సుడిగాలి పర్యటన చేపట్టారు. టోరెంట్ గ్రూప్ చైర్మన్ సమీర్ మెహతా, డైరెక్టర్లు షాన్ మెహతా, జిగీష్ మెహతాలతో జరిగిన చర్చల్లో ఫార్మా రంగంపై ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. వైజాగ్ ప్లాంట్ బ్యాక్‌వర్డ్ ఇంటిగ్రేషన్‌లో భాగంగా ఏపీఐలు, అధునాతన ఇంటర్మీడియట్ల తయారీ సామర్థ్యాలను విస్తరించే అవకాశాలను పరిశీలించాలని కోరారు. పారిశ్రామిక, వాణిజ్య వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా సౌర, పవన, హైబ్రిడ్ విద్యుత్ ప్రాజెక్టులకు కూడా ఏపీ అవకాశాలను వివరించారు. ఎనర్జీ స్టోరేజ్, గ్రీన్ మాలిక్యూల్స్ రంగాల్లో టోరెంట్ పవర్ విస్తరణ ప్రణాళికలకు అనుగుణంగా పంప్డ్ స్టోరేజ్, గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టులను రాష్ట్రంలో చేపట్టాలని సూచించారు. కంపెనీ విస్తరణ ప్రణాళికలను సమీర్ మెహతా లోకేశ్?కు వివరించారు. 2030 నాటికి 10 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని చేరుకోవడమే లక్ష్యమని ఏపీ ప్రభుత్వం చేసిన ప్రతిపాదనలను పరిశీలిస్తామని చైర్మన్ సమీర్ మెహతా వెల్లడించారు.

కాకినాడలో బహుముఖ పారిశ్రామిక పార్కు

వెల్‌స్పన్ గ్రూప్ సీఈఓ నితిన్ జైన్‌తో చర్చల్లో కాకినాడలో బహుముఖ పారిశ్రామిక పార్కు ఏర్పాటుకు లోకేశ్ ప్రతిపాదన పెట్టారు. టెక్స్‌టైల్స్, లాజిస్టిక్స్, డీఐ పైపుల తయారీ, పైపు కోటింగ్, గ్రీన్ అమోనియా యూనిట్లను ఒకే వేదికపై ఏర్పాటు చేసేలా ప్రణాళిక రూపొందించాలని కోరారు. విశాఖపట్నంలో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ ఏర్పాటు చేయాలని కూడా ఆహ్వానించారు. గత ఏడాది దావోస్‌లో చంద్రబాబుతో జరిగిన చర్చల్లో వచ్చిన ప్రతిపాదనల పురోగతిని ఇరువురు సమీక్షించారు. వెల్‌స్పన్ గ్రూప్ ఇప్పటికే రాష్ట్రంలో చేపట్టిన కార్యకలాపాలను నితిన్ జైన్ వివరించారు. కర్నూలు, కడప జిల్లాల్లో 100 మెగావాట్ల సౌర విద్యుత్ ప్రాజెక్టును సంస్థ నిర్వహిస్తోందన్నారు. కాకినాడ--శ్రీకాకుళం గ్యాస్ పైప్‌లైన్ కోసం ఏపీజీడీసీకి, రిలయన్స్ కేజీ-డీ6 ప్రాజెక్టుకు పైపులను సరఫరా చేస్తున్నట్లు



తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన తాజా ప్రతిపాదనలను పరిశీలిస్తామని స్పష్టం చేశారు.

విశాఖలో గ్రీన్‌ఫీల్డ్ టైర్ల తయారీ యూనిట్

గోకుల్ ఆగ్రో రిసోర్సెస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కనుభాయ్ జె.ఠక్కర్‌తో భేటీలో నెల్లూరులోని ప్రస్తుత ప్లాంట్ విస్తరణకు ప్రతిపాదన వచ్చింది. పామాయిల్, సోయాబీన్ ఆయిల్ రిఫైనరీలను ఏర్పాటు చేయాలని లోకేశ్ కోరారు. కృష్ణపట్నంలో రోజుకు 1,400 టన్నుల సామర్థ్యంతో ఏర్పాటు చేసిన వంటనూనె రిఫైనరీ 2024 నుంచి వాణిజ్య కార్యకలాపాలు నిర్వహిస్తోందని కనుభాయ్ ఠక్కర్ తెలిపారు. కాండ్ల, కృష్ణపట్నం, హల్దియా, మంగుళూరులో సంస్థకు ప్లాంట్లు ఉన్నాయని దక్షిణాది మార్కెట్ల కోసం మరింత విస్తరణకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని వెల్లడించారు.

చిరిపాల్ గ్రూప్ ఎండీ బ్రిజ్ మోహన్ చిరిపాల్, గ్రూ సోలార్ సీఈఓ వినయ్ థదానితో జరిగిన సమావేశంలో విశాఖలో గ్రీన్‌ఫీల్డ్ టైర్ల తయారీ యూనిట్‌పై చర్చించారు. మౌలిక వసతులు, రోడ్డు కనెక్టివిటీ, విధానపరమైన మద్దతు వంటి అంశాలను లోకేశ్ వివరించారు. విశాఖలో పారిశ్రామిక ప్రాజెక్టులకు ఉన్న అనుకూలతలను తెలియజేస్తూ పెట్టుబడికి ఆహ్వానించారు. టైర్ల తయారీ యూనిట్‌పై ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామని బ్రిజ్ మోహన్ చిరిపాల్ తెలిపారు.

52 దేశాలకుపైగా ఉత్పత్తులు

చిరిపాల్ గ్రూప్ కార్యకలాపాల విస్తృతిని బ్రిజ్ మోహన్ వివరించారు. నందన్ డెనిమ్, విశాల్ ఫ్యాబ్రిక్స్, నందన్ టెర్రీ వంటి వస్త్ర ఉత్పత్తులతో పాటు చిరిపాల్ పాలీఫిల్మ్స్, గ్రూ సోలార్, రసాయన ఉత్పత్తులను సంస్థ ఎగుమతి చేస్తోందన్నారు. 52కుపైగా దేశాలకు తమ ఉత్పత్తులు చేరుతున్నాయని తెలిపారు. తెలంగాణ, గుజరాత్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, జమ్మూ-కశ్మీర్‌లో ఇప్పటికే తయారీ యూనిట్లు ఉన్నాయని వెల్లడించారు.

నలుగురు జెన్‌జీలకు కోటంరెడ్డి టిక్కెట్లు

నెల్లూరు : ఆంధ్రప్రదేశ్‌లో త్వరలో జరగనున్న మున్సిపల్, స్థానిక సంస్థల ఎన్నికల్లో సరికొత్త నాయకత్వానికి బాటలు వేసే దిశగా అధికార కూటమి వ్యూహాత్మక అడుగులు వేస్తోంది. రాజకీయాల్లో పేరుకుపోయిన సంప్రదాయ మూస ధోరణిని బద్దలు కొడుతూ, డిజిటల్ యుగంలో పెరిగిన జెన్ జీ యువతను ప్రత్యక్ష ప్రజా జీవితంలోకి ఆహ్వానించాలన్న సరికొత్త కాన్సెప్ట్‌ను తెరపైకి తెస్తోంది. తలలు పండిన తర్వాతే ప్రత్యక్ష ఎన్నికల్లోకి రావాలన్న పాతకాలపు నిబంధనలను పక్కనపెట్టి, సమాజం పట్ల బాధ్యత, సామాజిక చైతన్యం, యువ రక్తంలో ఉన్న ఫైర్‌ను గుర్తించి వారిని కార్పొరేటర్లు, కౌన్సిలర్లుగా నిలబెట్టేందుకు క్షేత్రస్థాయిలో కసరత్తు ముమ్మరం చేసింది.ఈ విప్లవాత్మక మార్పునకు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తీసుకున్న తాజా నిర్ణయం ఒక బలమైన నాందిగా నిలిచింది. తన నియోజకవర్గ పరిధిలోని నగరపాలక సంస్థ డివిజన్లలో నలుగురు యువ జెన్ జీ అభ్యర్థులకు టిక్కెట్లు కేటాయించడమే కాకుండా, వారి ఎన్నికల ఖర్చు మొత్తాన్ని తానే స్వయంగా భరిస్తానని ఆయన ప్రకటించడం రాజకీయ వర్గాల్లో సంచలనంగా మారింది. రాజకీయాలంటే కేవలం ధనబలం, కుల సమీకరణాలు, పాతతరం నేతలకే పరిమితం కాదనే స్పష్టమైన సందేశాన్ని ఇది ప్రజల్లోకి పంపింది. ఇదే మోడల్‌ను రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కీలక నగరాలు, మేజర్ మున్సిపాలిటీల్లో అమలు చేసి, విద్యావంతులైన యువతను రాజకీయాల్లోకి లాగాలని కూటమి పెద్దలు భావిస్తున్నారు. ప్రస్తుత సమాజంలో ఓటరు నాడిని పరిశీలిస్తే.. సాంకేతికత, ఆధునిక ఆలోచనలు, వేగవంతమైన నిర్ణయాలు తీసుకునే నాయకత్వాన్నే నేటి తరం కోరుకుంటోంది. సోషల్ మీడియా ద్వారా ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తెచ్చే యువతీయువకులు పాలనా వ్యవస్థలో భాగస్వాములయితే స్థానిక సంస్థల పనితీరు సమూలంగా మారుతుందని కూటమి విశ్లేషిస్తోంది.ఈ సరికొత్త ప్రయోగం వెనుక ఉన్న అసలు రాజకీయ లక్ష్యం భవిష్యత్ నాయకత్వ నిర్మాణం . టీడీపీ, జనసేన శ్రేణుల్లో రాబోయే రెండు మూడు దశాబ్దాల రాజకీయాలను శాసించగల బలమైన ద్వితీయ, తృతీయ శ్రేణి నాయకత్వాన్ని ఈ మున్సిపల్ పోరు నుంచే తయారు చేయాలని చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ లక్ష్యంగా పెట్టుకున్నారు. క్షేత్రస్థాయిలో వార్డు, డివిజన్ స్థాయి నుంచే ప్రజలతో మమేకమై పనిచేసే నాయకులను తీర్చిదిద్దడం వల్ల పార్టీల సంస్థాగత పునాదులు మరింత పటిష్టమవుతాయని వారు గట్టిగా విశ్వసిస్తున్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు కేవలం పార్టీల బలపరీక్షగానే కాకుండా.. సంప్రదాయ పాతతరం రాజకీయాలకు, ఆవేశం-ఆలోచన కలగలిసిన కొత్తతరం ఆలోచనలకు మధ్య జరిగే పరివర్తనగా మారనున్నాయి. యువతకు టిక్కెట్లు ఇవ్వడంతో పాటు వారిని గెలిపించుకోగలిగితే, ఏపీ రాజకీయాల్లో ఇదొక సువర్ణ అధ్యాయంగా మిగిలిపోనుంది. ఒకప్పుడు రాజకీయాలంటే భయపడి దూరంగా ఉన్న విద్యావంతులైన యువత, నేడు స్థానిక పాలనను తమ చేతుల్లోకి తీసుకునేందుకు సిద్ధమవుతుండటం రాష్ట్ర ప్రజాస్వామ్య వ్యవస్థకు శుభపరిణామం అవుతుందనడంలో సందేహం లేదు.

విఘ్నేశ్వరా వెళ్లి రావయ్యా

అశేష భక్త వాహిని జయజయధ్వానాల మధ్య ఖైరతాబాద్ వినాయకుడి నిమజ్జన కార్యక్రమం అత్యంత వైభవంగా ముగిసింది. 11 రోజుల పాటు భక్తులతో ధూపదీప నైవేద్యాలందుకున్న ఆ గణనాథుడు గంగమ్మ ఒడిని చేరుకున్నాడు. ఈ క్రతువును చూసేందుకు ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. దీంతో హైదరాబాద్? నగరం జనసంద్రంగా మారింది. తొలుత బాహుబలి క్రేన్‌లో సాంకేతిక లోపంతో బడా గణేశ్? టస్కర్‌పైకి ఆలస్యంగా చేరాడు. ఉదయం 6 గంటలకు ప్రారంభం కావాల్సిన శోభాయాత్ర, క్రేన్?లో సమస్య కారణంగా 3 గంటల ఆలస్యంగా 9 గంటలకు ప్రారంభమైంది. 'జై బోలో గణేశ్? మహరాజ్ ?కీ జై' అంటూ భక్తుల జయజయధ్వానాలు మార్మోగాయి. అశేష భక్తజనావళి నినాదాల మధ్య ఆ గణనాథుడు గంగమ్మ ఒడిని చేరాడు. బడా గణేశ్ శోభాయాత్ర ఆద్యంతం కన్నుల పండువగా సాగింది. భక్తుల కోలాహలం మధ్య సంప్రదాయ మేళతాళాలతో ఖైరతాబాద్ గణేశుడి శోభాయాత్ర ట్యాంక్?బండ్ క్రేన్? 4 వద్దకు చేరుకుంది. భక్తులు గణనాథుడిపైకి పుష్పాలు చల్లుతూ, డోలు వాయిస్తూ శోభాయాత్రలో పాల్గొన్నారు. ఆ గణనాథుని కడసారి చూసేందుకు జనం తండోపతండాలుగా తరలివచ్చారు. దారి పొడవునా జై బోలో గణేశ్ మహరాజ్ కీ అంటూ నీరాజనాలు పలికారు. సెన్సేషన్ థియేటర్, టెలిఫోన్ భవన్, తెలుగు తల్లి ఫ్లైఓవర్ పక్క నుంచి సచివాలయం మీదుగా సాగర తీరానికి గణేశుడు చేరుకున్నాడు. నిమజ్జనాల సందర్భంగా హైదరాబాద్‌లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

భారీ భద్రతా వలయంలో హైదరాబాద్

గణేశ్ నిమజ్జనాల సందర్భంగా ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అధికారులు చర్యలు చేపట్టారు. నగరాన్ని భారీ భద్రతా వలయంలోకి తీసుకొచ్చారు. 20 వేల మందికి పైగా సిబ్బందితో పాటు కేంద్ర బలగాలను రంగంలోకి దించారు. ఇక మహా నిమజ్జన శోభాయాత్రను క్షణక్షణం పర్యవేక్షించేందుకు హైదరాబాద్ సిటీ పోలీస్ అత్యాధునిక సాంకేతికతను వినియోగించింది. 10 వేల సీసీ కెమెరాలు, 24 డ్రోన్లు, హైరైజ్ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేసింది.

నవంబర్ 1 నుంచి ఖరీఫ్ ధాన్యం సేకరణ

ఖరీఫ్ 2026-27కు సంబంధించి ధాన్యం సేకరణను నవంబర్ 1 నుంచి చేపట్టనున్నట్లు రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలియచేశారు. ప్రస్తుత ఖరీఫ్?లో దాదాపు 37లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించనున్నట్లు మంత్రి చెప్పారు. విజయవాడలోని ఆంత్రాక్స్ ఎక్స్ కన్వెన్షన్ హాల్?లో ఖరీఫ్ 2026-27 ధాన్యం సేకరణ సన్నద్ధతపై కార్యశాల జరిగింది.

ముఖ్య అతిథిగా మంత్రి నాదెండ్ల మనోహర్

పౌరసరఫరాలు, వ్యవసాయ శాఖ అధికారులు, సంయుక్త కలెక్టర్లు, రైస్ మిల్లర్లతో పౌర సరఫరాల శాఖ నిర్వహించిన ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోళ్ల కార్యశాలకు మంత్రి నాదెండ్ల మనోహర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పౌర సరఫరాల శాఖ కమిషనర్ కన్నబాబు, వ్యవసాయశాఖ డైరెక్టర్ మనాజిర్ జీలాని సమూన్, ఏపీఎస్‌సీఎస్‌సీఎల్ చైర్మన్ సుధీర్, ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డా. పీ.వీ సత్యనారాయణ, పౌర సరఫరాల శాఖ డైరెక్టర్ నుపూర్ అజయ్ కుమార్, రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా 2,619 కొనుగోలు కేంద్రాలు

ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా నవంబర్ 1 నుంచి ఖరీఫ్ ధాన్యం సేకరణ ప్రక్రియను ప్రారంభించనున్నట్లు తెలిపారు. వ్యవసాయ శాఖ అంచనాల ప్రకారం ఈ ఖరీఫ్‌లో దాదాపు 37 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ధాన్యం కొనుగోళ్ల కోసం రాష్ట్రవ్యాప్తంగా 2,619 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. కొనుగోలు కేంద్రాల నిర్వహణ కోసం దాదాపు 24,000 మంది సిబ్బందిని కేటాయిస్తున్నట్లు తెలియచేశారు. సేకరణ ప్రక్రియ నిమిత్తం 6 కోట్ల 10 లక్షల గన్నీ బ్యాగుల సిద్ధం చేశామన్నారు. ధాన్యం రవాణా కోసం జీపీఎస్ అమర్చిన సుమారు 31 వేల వాహనాలను వినియోగించనున్నామన్నారు.

" ధాన్యం కొనుగోలు సన్నద్ధతపైన పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వర్క్‌షాప్‌లో పాల్గొనడం జరిగింది. ధాన్యం సేకరణకు 24 వేల మంది సిబ్బందిని నియమించి 37 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణకు ఏర్పాట్లు చేస్తున్నాం. ఎల్‌నినో ప్రభావంతో ధాన్యం సేకరణ అంచనా తగ్గింది. ఖరీఫ్ ధాన్యం సేకరణకు 2,619 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తాం. కల్లాల నుంచి మిల్లులకు ధాన్యం రవాణాకు 31 వేల వాహనాలు అందుబాటులో ఉంచుతాం.ఈ ఏడాది రైతులకు రవాణా ఖర్చులు చెల్లించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం."

నేరుగా రైతుల ఖాతాల్లోకి

దేశంలోనే తొలిసారిగా ధాన్యం కొనుగోలుతో పాటే నేరుగా రైతుల ఖాతాల్లోకి రవాణా ఛార్జీలను జమ చేసే సంస్కరణలను ఈ ఖరీఫ్?లో అమలు చేస్తున్నామని మంత్రి అన్నారు. రైతులకు ఇబ్బంది లేకుండా మిల్లర్లు, అధికారులు పూర్తి సమన్వయంతో, జవాబుదారీతనంతో పనిచేయాలని ఆదేశించామని మంత్రి తెలిపారు. ఎల్-నినో ప్రభావం వల్ల గతంలో కోటి 60 లక్షల టన్నులుగా ఉన్న అంచనా కోటి 10 లక్షల టన్నులకు తగ్గిందని, ప్రస్తుత వర్షాల ఆధారంగా అవసరమైతే కేంద్రంతో మాట్లాడి ధాన్యం సేకరణ లక్ష్యంలో మార్పులు చేస్తామని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలియచేశారు.

సహాయకచర్యలు వేగవంతం చేయాలి

రాష్ట్రంలో తీవ్ర వాయుగుండం, భారీ వర్షాల వల్ల దెబ్బతిన్న ప్రాంతాల్లో సహాయక, పునరుద్ధరణ చర్యలను యుద్ధప్రాతిపదికన వేగవంతం చేయాలని మంత్రి అచ్చెన్నాయుడు ఉన్నతాధికారులను ఆదేశించారు.



శ్రీకాకుళం జిల్లాలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో మంత్రి అచ్చెన్నాయుడు పర్యటించారు. వడ్డివాడ, అంట్లవరం, వడ్డితాండ్ర, సంతబొమ్మాళి గ్రామాల్లో ముంపు ప్రాంతాలను, వరద నీటిలో మునిగిన పంట పొలాలను మంత్రి స్వయంగా పరిశీలించారు. రైతులతో నేరుగా మాట్లాడి పంట నష్టంపై వివరాలు తెలుసుకున్నారు. అనంతరం గొదలాం, కొల్లిపాడు, లక్కివలస, మరువాడ, మేఘవరం గ్రామాల్లోనూ పర్యటించి వరద ముంపు పరిస్థితులను పరిశీలించారు. పార్వతీపురం మన్యం, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ, శ్రీకాకుళం జిల్లాల కలెక్టర్లు, వివిధ శాఖల ఉన్నతాధికారులతో మంత్రి గురువారం ఉన్నత స్థాయి టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. క్షేత్రస్థాయిలో పంట నష్టాన్ని అంచనా వేసి నివేదికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. వరదల కారణంగా రైతులకు జరిగిన పంట నష్టాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా పంట నష్టం, మౌలిక వసతుల పునరుద్ధరణ, నీటి నిల్వ సామర్థ్యంపై అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.

తక్షణ పంట నష్టం అంచనా

వ్యవసాయ, ఉద్యాన పంటల నష్టంపై క్షేత్రస్థాయిలో తక్షణమే సర్వే చేపట్టి, ఎన్యూమరేషన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలి.

రైతులకు సాంకేతిక సలహాలు: పొలాల్లో నిలిచిన వర్షపు నీటిని వెంటనే తొలగించేందుకు చర్యలు చేపట్టాలి. అధికారులు స్వయంగా పొలాలను సందర్శించి, పంటల సంరక్షణకు సంబంధించి రైతులకు అవసరమైన సాంకేతిక సలహాలు, సూచనలు అందించాలి.

రహదారుల మరమ్మతులు: వర్షాల వల్ల దెబ్బతిన్న రోడ్లు, మౌలిక వసతుల నష్టాన్ని అంచనా వేయాలి. ప్రజా రవాణాకు ఇబ్బంది కలగకుండా అత్యవసర రహదారులకు యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేపట్టాలి.

వర్షపు నీటి సంరక్షణ: కురుస్తున్న భారీ వర్షాల నీటిని వృథా కానివ్వకుండా చెరువులు, జలాశయాల్లో సాధ్యమైనంత మేర నిల్వ చేయాలి. భవిష్యత్తులో సాగు, తాగునీటి అవసరాలకు ఈ నీటిని వినియోగించుకునేలా పక్కా ప్రణాళిక రూపొందించాలి.

శాఖల సమన్వయం: వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక, మత్స్య శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి నష్టపోయిన రైతాంగానికి తక్షణ సహాయం అందించాలి. ఈ కష్టసమయంలో ప్రభుత్వం రైతులకు ఎల్లవేళలా అండగా ఉంటుందని, క్షేత్రస్థాయిలో సహాయక చర్యల్లో ఎలాంటి అలసత్వం వహించినా సహించేది లేదని మంత్రి స్పష్టం చేశారు.

కమల్ అమృత్ వాణి-267



మౌనం న దౌర్బల్యం స్యాత్ సమయే వాక్యవర్జితమ్।
యత్ర వాచా న సాధ్యేత తత్ర మౌనం ప్రశస్యతే॥

తాత్పర్యం. ప్రతి సందర్భంలో మాట్లాడటం అవసరం లేదు.కొన్ని సందర్భాల్లో మౌనమే ఉత్తమమైన సమాధానం. కోపంలో పలికిన మాటలు తిరిగి వెనక్కి రావు.ఆలోచించకుండా మాట్లాడితే మనసులను గాయపరిచే అవకాశం ఉంటుంది.సరైన సమయంలో మౌనంగా ఉండటం బలహీనత కాదు,అది ఆత్మనిగ్రహానికి, పరిపక్వతకు సూచిక.ఎప్పుడు మాట్లాడాలి,ఎప్పుడు మౌనంగా ఉండాలి అనే జ్ఞానం జీవితంలో ఎంతో విలువైనది.

✍ కమలేకర్ నాగేశ్వర్ రావు 'కమల్'

ఘనంగా అంగన్‌వాడీ ఉత్సవం

-పోషకాహార ప్రదర్శన.. చిన్నారుల ఆటపాటలతో సందడి





వేంపల్లె సెప్టెంబరు 25 (కదిలించే వార్త):

వేంపల్లె ఐసీడీఎస్ ప్రాజెక్టు వరిధిలోని గాండ్ల వీధి, బక్కన్నగారిపల్లి-2 అంగన్‌వాడీ కేంద్రాల్లో శుక్రవారం అంగన్‌వాడీ ఉత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు, చిన్నారులు, వారి తల్లులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.చిన్నారులు, గర్భిణులు, బాలింతల ఆరోగ్య వరిరక్షణకు అవసరమైన పౌష్టికాహార వదార్థాలను ప్రత్యేకంగా ప్రదర్శించారు. గుడ్లు, వప్పుధాన్యాలు, వివిధ రకాల కూరగాయలు, ఆకుకూరలు, పాలు తదితర పోషకాహార వదార్థాలను ఆకర్షణీయంగా అలంకరించి ప్రదర్శించారు. సమతుల్య ఆహారం తీసుకోవడం ద్వారా పిల్లల ఎదుగుదల, ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవచ్చని వివరించారు.ఉత్సవంలో చిన్నారులు ఆటపాటల్లో ఉత్సాహంగా పాల్గొని సందడి చేశారు. పిల్లల శారీరక, మానసిక వికాసం, ప్రాథమిక విద్య, ఆరోగ్య వరిరక్షణలో అంగన్‌వాడీ కేంద్రాల ప్రాధాన్యతపై తల్లులకు అవగాహన కల్పించారు.కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ప్రజాప్రతినిధులు, అంగన్‌వాడీ సిబ్బందిని శాలువాలతో సత్కరించారు. అంగన్‌వాడీ సూపర్వైజర్లు, కార్యకర్తలు, ఆయాలు, గ్రామ ప్రముఖులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

అంత్యోదయ స్ఫూర్తితోనే వికసిత భారత్ నిర్మాణం

-పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ ఆశయాలను ముందుకు తీసుకెళ్తున్న ప్రధాని

మోదీ: గాలి హరిప్రసాద్



వేంపల్లె సెప్టెంబరు 25 (కదిలించే వార్త):

సమాజంలోని చిట్టచివరి వ్యక్తికి ప్రభుత్వ సంక్షేమ వథకాల ఫలాలు అందించాలనే అంత్యోదయ స్ఫూర్తితోనే వికసిత భారత్ నిర్మాణం సాధ్యమవుతుందని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ అన్నారు. పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం వేంపల్లిలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా గాలి హరిప్రసాద్ మాట్లాడుతూ.. జనసంఘ్ వ్యవస్థాపకుడు, బీజేపీ సిద్ధాంతకర్త పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమన్నారు. ఆయన ప్రతిపాదించిన ఏకాత్మ మానవతావాదం, అంత్యోదయ సిద్ధాంతాలు సమాజంలోని అన్ని వర్గాల అభ్యున్నతికి మార్గదర్శకంగా నిలిచాయని పేర్కొన్నారు.అంత్యోదయం అంటే సమాజంలోని అట్టడుగు వర్గాల నుంచి చిట్టచివరి వ్యక్తి వరకు అభివృద్ధి, సంక్షేమ ఫలాలు చేరాలనే లక్ష్యమని తెలిపారు. ఈ ఆశయాన్ని స్ఫూర్తిగా తీసుకుని వ్రధానమంత్రి నరేంద్ర మోదీ సుపరిపాలన దిశగా చర్యలు చేపడుతున్నారని అన్నారు.'సబ్‌కా సాత్--సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్, సబ్‌కా వ్రయాస్' స్ఫూర్తితో కేంద్ర వ్రభుత్వం వలు రంగాల్లో సంస్కరణలు చేవడుతోందని తెలిపారు. జీఎస్టీలో చేపట్టిన సంస్కరణలతో పాటు వివిధ సంక్షేమ వథకాల ద్వారా అన్ని వర్గాల వ్రజలకు వ్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. దీనదయాళ్ ఉపాధ్యాయ ఆశయాలను వ్రజల్లోకి తీసుకెళ్లేందుకు బీజేపీ కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకుడు లక్ష్మిరెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా వ్రధాన కార్యదర్శి వుష్పలత నాయక్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు రంగారెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబోయిన రవియాదవ్, బీజేవైఎం జిల్లా నాయకుడు మునగల చంద్ర, ఎస్సీ మోర్చా సీనియర్ నాయకుడు ముద్ది శివకృష్ణ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.
నులిపురుగుల నిర్మూలనతో ఆరోగ్యకరమైన బాల్యం

1--19 ఏళ్ల పిల్లలకు అల్బెండజోల్ మాత్రలు.. పరిశుభ్రతపై అవగాహన

వేంపల్లె సెప్టెంబరు 25 (కదిలించే వార్త):



జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా తాళ్లపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వరిధిలోని వ్రభుత్వ, వ్రైవేట్ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో శుక్రవారం వ్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా మధ్యాహ్న భోజనం అనంతరం 1 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు అల్బెండజోల్ 400 మి.గ్రా. మాత్రలను ఆరోగ్య సిబ్బంది పర్యవేక్షణలో నమిలి మింగించారు.తాళ్లపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో వీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ ఎల్.వూర్వజ పాల్గొని విద్యార్థులకు వ్యక్తిగత వరిశుభ్రత, చేతులు శుభ్రంగా కడుక్కునే విధానం, పోషకాహారం వ్రాధాన్యతపై అవగాహన కల్పించారు. నులివురుగుల నివారణకు వరిశుభ్రతతో పాటు సమతుల్యమైన పోషకాహారం తీసుకోవడం అవసరమని వివరించారు.భోజనానికి ముందు, మరుగుదొడ్డిని ఉపయోగించిన అనంతరం సబ్బుతో చేతులు శుభ్రంగా కడుక్కోవాలని సూచించారు. గోళ్లను క్రమం తప్పకుండా కత్తిరించుకోవడం, వరిసరాలను వరిశుభ్రంగా ఉంచుకోవడం, సురక్షితమైన నీటిని తాగడం వంటి జాగ్రత్తలు పాటించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంఫీహెచ్ఎస్ (ఎం) కె.అంకయ్య, ఏఎన్ఎం టీ.లక్ష్మీదేవి, ఆశా కార్యకర్త కె.సౌజన్య, పాఠశాల హెచ్ఎం టీ.రవికుమార్, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సమాజ సేవకు ప్రోత్సహించడమే ఎన్ఎస్ఎస్ ఉద్దేశం

పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 25

వ్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల పులివెందుల లో ఎన్ ఎస్ ఎస్ యూనిట్ వన్ అండ్ టు ఆధ్వర్యంలో వ్రిన్సివల్ డాక్టర్ బి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ డే నిర్వహించడం జరిగినది. సామాజిక సేవను నిర్వచించి దేశాన్ని అభివృద్ధి వథంలో నడిపించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సివల్ కమిషనర్ తనుజ మేడం విచ్చేసి విద్యార్థినులను ఉద్దేశించి వ్రసంగించారు.ఈ రోజు మనం జాతీయ సేవా వథకం -- ఎన్ ఎస్ ఎస్ కార్యక్రమంలో భాగంగా ఒకచోట చేరడం ఎంతో ఆనందంగా ఉంది.ఎన్ ఎస్ ఎస్ యొక్క వ్రధాన లక్ష్యం "నేను కాదు, నీవు" అనే సేవా భావాన్ని విద్యార్థుల్లో పెంపొందించడం. ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులకు కేవలం పాఠ్యపుస్తక జ్ఞానాన్ని మాత్రమే కాకుండా, సమాజం పట్ల బాధ్యత, సేవాభావం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు మరియు మానవతా విలువలను నేర్పిస్తుంది. సమాజంలోని సమస్యలను అర్థం చేసుకొని, వాటి వరిష్కారంలో





విద్యార్థులు భాగస్వాములు కావడం ఎన్ఎస్ఎస్ యొక్క ముఖ్య ఉద్దేశ్యం. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు వరిశుభ్రత, ఆరోగ్యం, వర్యావరణ వరిరక్షణ, రక్తదానం, మొక్కల పెంపకం, అక్షరాస్యత, మహిళా సాధికారత, సామాజిక అవగాహన వంటి అనేక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలి.ఒక మంచి ఎన్ఎస్ఎస్ వాలంటీర్ అంటే కార్యక్రమాలకు హాజరయ్యే వ్యక్తి మాత్రమే కాదు; అవసరంలో ఉన్నవారికి సహాయం చేసే, సమాజం పట్ల బాధ్యత కలిగి ఉండే, ఇతరులకు ఆదర్శంగా నిలిచే వ్యక్తి.వైస్ వ్రిన్సివల్ డాక్టర్ యు శ్రీనిత వ్రతి విద్యార్థి తన చుట్టూ ఉన్న సమాజాన్ని మెరుగుపరచడానికి ఒక చిన్న అడుగు వేయాలి. ఒక మొక్క నాటడం, ఒక వ్యక్తికి అవగాహన కల్పించడం, ఒక గ్రామాన్ని వరిశుభ్రంగా ఉంచడం, ఒకరికి సహాయం చేయడం వంటి చిన్న చర్యలే పెద్ద సామాజిక మార్పుకు దారితిస్తాని తెలిపారు.

విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తి పెంపొందించాలి

-క్రీడలతో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, పట్టుదల పెంపొందుతాయి: అజ్జగుట్టు రఘునాథరెడ్డి

వేంపల్లె సెప్టెంబరు 25 (కదిలించే వార్త):

విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని, క్రీడల ద్వారా శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, పట్టుదల పెంపొందుతాయని వేంపల్లి టీడీపీ ఇన్‌చార్జి అజ్జగుట్టు రఘునాథరెడ్డి అన్నారు.రామకృష్ణపురం, నందివల్లె స్వామి వివేకానంద ఇంగ్లిష్ మీడియం హైస్కూల్‌లో నిర్వహించిన స్పోర్ట్స్ ఫెస్ట్‌లో రామకృష్ణ మిషన్ స్వామి సుకృతానందతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన వివిధ క్రీడా పోటీలను వీక్షించి, క్రీడాకారులను అభినందించారు.విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి క్రీడలు ఎంతో అవసరమని రఘునాథరెడ్డి పేర్కొన్నారు. క్రీడల్లో పాల్గొనడం వల్ల గెలుపోటములను సమానంగా స్వీకరించే మనస్తత్వం, జట్టు స్ఫూర్తి, క్రమశిక్షణ అలవడతాయని తెలిపారు. వ్రతి విద్యార్థి తనలోని వ్రతిభను





గుర్తించి, క్రీడల్లోనూ ముందుకు సాగాలని సూచించారు.పాఠశాల స్థాయి నుంచే విద్యార్థుల్లో క్రీడలపై ఆసక్తిని పెంపొందించేందుకు ఇటువంటి స్పోర్ట్స్ ఫెస్ట్‌లు నిర్వహించడం అభినందనీయమన్నారు. పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులను స్వామి సుకృతానందతో కలిసి అభినందించి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని శుభాకాంక్షలు తెలిపారు.

అంగన్వాడీ కేంద్రాల్లో ఉత్సవ సందడి

-గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు సేవలపై అవగాహన
-పోషకాహారం, వ్రీస్కూల్ విద్య, ఎదుగుదల వర్యవేక్షణపై వ్రత్యేక దృష్టి

వేంపల్లె సెప్టెంబరు 25 (కదిలించే వార్త):

గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న సేవలను మరింత చేరువ చేయడంతో పాటు వాటిపై అవగాహన కల్పించేందుకు 'అంగన్వాడీ ఉత్సవాలు' వ్రారంభమయ్యాయి. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆదేశాల మేరకు సెప్టెంబరు 25 నుంచి అక్టోబరు 7వ తేదీ వరకు మండలంలోని వ్రతి అంగన్వాడీ కేంద్రంలో వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం వేంపల్లి మండలంలోని గాండ్లవీధి, బక్కన్నగారిపల్లి-1, బక్కన్నగారిపల్లి-2 అంగన్వాడీ కేంద్రాల్లో ఉత్సవాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఐసీడీఎస్ వేంపల్లి వ్రాజెక్టు సీడీపీఓ వి.సునీత మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న పౌష్టికాహారం, వ్రీస్కూల్ విద్య, పిల్లల బరువు, ఎత్తు తదితర ఎదుగుదల అంశాల వర్యవేక్షణ వంటి సేవలను లబ్ధిదారులు తప్పనిసరిగా వినియోగించుకోవాలని సూచించారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని నివారించడంతో పాటు పిల్లల శారీరక, మానసిక, మేధో వికాసానికి అంగన్వాడీ కేంద్రాలు కీలకంగా పనిచేస్తున్నాయని తెలిపారు.వ్రతి నెల మొదటి శనివారం నిర్వహించే శిశు దివస్‌లో





ఆరు సంవత్సరాల లోపు పిల్లల బరువు, ఎత్తు తీసి ఎదుగుదలను వర్యవేక్షిస్తామని చెప్పారు. మొదటి, మూడవ బుధవారాల్లో పోషణ దినం, అన్నవ్రాసన, వ్రీస్కూల్ సంసిద్ధత, వ్రజారోగ్యంపై కమ్యూనిటీ ఆధారిత కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. మూడవ శనివారం పిల్లలకు యోగా, నాలుగో శనివారం వ్రీస్కూల్ విద్యపై తల్లులకు అవగాహన కల్పిస్తామని వివరించారు.వ్రధానమంత్రి మాతృ వందన యోజన ద్వారా అర్హులైన గర్భిణులు, బాలింతలకు అందే ఆర్థిక వ్రయోజనాలను సద్వినియోగం చేసుకోవాలని సీడీపీఓ సూచించారు. మిషన్ వాత్సల్య స్పాన్సర్‌షిప్ వథకం ద్వారా తల్లిదండ్రులను కోల్పోయిన అర్హులైన పిల్లల విద్య కోసం నెలకు రూ.4,000 చొప్పున ఆర్థిక సహాయం అందుతుందని తెలిపారు. అర్హులైన వారు వథకాలలో నమోదు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో లబ్ధిదారులతో అంగన్వాడీ కేంద్రాల ద్వారా పొందుతున్న సేవలు, వారి అనుభవాలపై చర్చించారు. వ్రీస్కూల్ పిల్లలకు రైమ్స్, ఆటల ద్వారా వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. చురుకుగా పాల్గొన్న పిల్లలకు బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి సుష్మా, మండల అధ్యక్షుడు ఈశ్వర్‌రెడ్డి, సౌభాగ్యలక్ష్మి, మాజీ ఎంపీటీసీ మణిగోపాల్‌రెడ్డి తదితరులు బహుమతులు అందజేశారు.అంగన్వాడీ కేంద్రాల్లో మెరుగైన సేవలు అందిస్తున్న కార్యకర్తలు, సహాయకులకు కార్యక్రమంలో చిరు సత్కారం చేసి అభినందించారు.

స్మార్ట్ కిచెన్‌లో రుచికరమైన.. పరిశుభ్రమైన భోజనం







-18 పాఠశాలల్లో 1,958 మంది విద్యార్థులకు భోజన సరఫరా

వేంపల్లె సెప్టెంబరు 25 (కదిలించే వార్త):

విద్యార్థులకు రుచికరమైన, వరిశుభ్రమైన నాణ్యమైన భోజనం అందించడమే వ్రభుత్వ లక్ష్యమని డీఆర్‌డీఏ వ్రాజెక్టు డైరెక్టర్, పులివెందుల నియోజకవర్గ వ్రత్యేక అధికారి రాజ్యలక్ష్మి తెలిపారు. శుక్రవారం వేంపల్లి మండలంలోని డొక్కా సీతమ్మ స్మార్ట్ కిచెన్‌ను ఆమె వరిశీలించారు. భోజనం తయారీ, నాణ్యత, వరిశుభ్రత, ప్యాకింగ్, పాఠశాలలకు తరలింపు వ్రక్రియను వరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.వ్రస్తుతం మండలంలోని 18 పాఠశాలల్లో 1,958 మంది విద్యార్థులకు స్మార్ట్ కిచెన్ ద్వారా భోజనం అందిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు నిర్దిష్ట సమయానికి భోజనం అందేలా సిబ్బంది చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆహార నాణ్యత, వరిశుభ్రతకు అత్యంత వ్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు.స్మార్ట్ కిచెన్ సిబ్బంది సమన్వయంతో పనిచేస్తున్నారని ఆమె అభినందించారు. కార్యక్రమంలో వంచాయతీరాజ్ శాఖ ఏఈ శ్రీనివాసులు, ఏపీఎం వెంకటేశ్వరరావు, మండల సమాఖ్య కార్యదర్శి షబ్రూన్, కిచెన్ మేనేజర్ కవిత, డిస్పాచ్ మేనేజర్ కమల, సీసీ రెడ్డయ్య, అకౌంటెంట్ వీరాంజనేయులు పాల్గొన్నారు.

దోమకాటు--ఆరోగ్యానికి చేటు

-బాలికలు వ్యక్తిగత వరిశుభ్రతకు వ్రాధాన్యత ఇవ్వాలి:
-డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ ఖాజా మొనుద్దీన్‌లి
-బీసీ సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం

పులివెందుల: కదిలించే వార్త సెప్టెంబర్ 25





పులివెందుల వట్టణంలోని మహాత్మా జ్యోతిబా ఫూలే బీసీ సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా శుక్రవారం వ్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. పులివెందుల ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి (డిప్యూటీ డీఎంహెచ్ఓ) డాక్టర్ ఖాజా మొనుద్దీన్ వర్యవేక్షణలో విద్యార్థినులకు భోజనం చేసిన అనంతరం ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేసి, మింగించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఖాజా మొనుద్దీన్ మాట్లాడుతూ... కడుపులో నులిపురుగులు చేరడం వల్ల ముఖ్యంగా బాలికల్లో తీవ్ర రక్తహీనత, పోషకాహార లోపం, కడుపునొప్పి, నిరంతర నీరసం వంటి సమస్యలు తలెత్తుతాయన్నారు. వీటివల్ల విద్యార్థినులు శారీరకంగా బలహీనపడి చదువుపై ఏకాగ్రత కోల్పోతారని డాక్టర్ ఖాజా మొనుద్దీన్ తెలిపారు. అనంతరం సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లాడుతూ దోమకాటు వల్ల డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా, ఫైలేరియా (బోదకాలు) వంటి వ్రాణాంతక వ్యాధులు వ్రబలే వ్రమాదం ఉందని హెచ్చరించారు. దోమల నివారణకు వ్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలన్నారు.

-బాలికలు పాటించాల్సిన జాగ్రత్తలు:

హాస్టల్ గదుల రక్షణ: దోమలు గదుల్లోకి రాకుండా కిటికీలకు మెష్‌లు ఉండాలి. రాత్రి వేళల్లో తప్పనిసరిగా దోమతెరలు (మస్కిటో నెట్స్) వాడాలి. నీటి నిల్వల తొలగింపు: పాఠశాల వ్రాంగణం, వాష్‌రూమ్‌ల వద్ద నీరు నిల్వ ఉండే డబ్బాలు, పాత కుండలు, కొబ్బరి చివ్పలను ఎవ్పటికవ్పుడు తొలగించాలి. డ్రైడే ఆచరణ: నీటి తొట్లు, డ్రమ్ములను వారానికి ఒకసారి ఖాళీ చేసి, ఆరబెట్టి శుభ్రం చేసుకోవాలి. వ్యక్తిగత భద్రత: శరీరం పూర్తిగా కవ్పబడేలా దుస్తులు ధరించాలి. సాయంత్రం వేళల్లో ఆరుబయట తిరిగేటవ్పుడు జాగ్రత్తలు వహించాలి అని సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య తెలిపారు. వైద్యాధికారి డాక్టర్ శాంతకుమార్ మాట్లాడుతూ...బాలికలు వ్యక్తిగత వరిశుభ్రత పాటించాలని, భోజనానికి ముందు, మరుగుదొడ్డి వాడిన తర్వాత చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలని సూచించారు. ఈరోజు గైర్హాజరైన విద్యార్థినులకు అక్టోబర్ 5వ తేదీన నిర్వహించే 'మావ్-అవ్ డే' నాడు ఆల్బెండజోల్ మాత్రలు వేస్తామని డాక్టర్ శాంతకుమార్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ నరేష్, హాస్టల్ ఏఎన్ఎం సుష్మా, ఆరోగ్య కార్యకర్త లక్ష్మి, పాఠశాల వ్రిన్సివాల్ హరిత ఆశా కార్యకర్త సావిత్రి, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రారంభమైన యంత్ర 2కె 26

పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 25

పులివెందుల జె ఎన్ టి యూ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, పులివెందులలోని మెకానికల్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యంత్ర 2కె 26 -- నేషనల్ లెవెల్ ఎవెన్త్ఫఅఅఖిశ్రీ ాాఎఇూశీంఅబఎ ఉ ఔశీతీఎంఫ్ఫశీఱూ ప్రారంభోత్సవ కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మూడు రోజుల పాటు నిర్వహించనున్న ఈ కార్యక్రమంలో డ్రోన్ టెక్నాలజీ, రోబోటిక్స్ టెక్నాలజీ మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఏ 1 (అంశాలపై ప్రత్యేక వర్క్షాప్లు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. విద్యార్థుల్లో సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించే లక్ష్యంతో పేపర్ ప్రజెంటేషన్, పోస్టర్ ప్రజెంటేషన్, ప్రాజెక్ట్ ఎగ్జిబిషన్, టెక్నికల్ క్విజ్, ఫోటో కాంటెస్ట్, సాంస్కృతిక కార్యక్రమాలు తదితర కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి 320 మంది విద్యార్థులు హాజరయ్యారు. అదేవిధంగా రాయలసీమ ప్రాంతంలోని వివిధ గ్రామాల నుంచి 100 మంది రైతులు పాల్గొన్నారు. రైతులకు వ్యవసాయ రంగంలో డ్రోన్ టెక్నాలజీ వినియోగంపై ఉచిత అవగాహన సదస్సు మరియు శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టి . చంద్రశేఖర్ రెడ్డి,చీఫ్ సూపరడెంట్ యూ సి ఐ ఎల్ తుమ్మలపల్లి హాజరయ్యారు. అతిథులుగా ××× టి డి ఎమ్ కర్నూలు అసోసియేట్ ప్రొఫెసర్ డా. కె. కృష్ణ నాయక్, II క్లబ్ ఫౌండర్ శ్రీ ా.ణ. ఫర్వీజ్ హుస్సేన్ పాల్గొన్నారు. కళాశాల





ప్రిన్సిపాల్ డా. డి. విష్ణు వర్ధన్, వైస్ ప్రిన్సిపాల్ కె. శేష మహేశ్వరమ్మ, సీనియర్ ప్రొఫెసర్ వి . వేణుగోపాల్ రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు, రైతులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి టి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రస్తుతం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్తో పాటు మెకానికల్ ఇంజినీరింగ్ మరియు మెకానికల్ పరిశ్రమలకు కూడా ఎంతో ప్రాధాన్యత ఉందని అన్నారు. భవిష్యత్తులో ఏ1 ఆధారిత సాంకేతికతలతో పాటు మెకానికల్ పరిశ్రమకు అవసరమైన నైపుణ్యాలను విద్యార్థులకు అందించేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. వచ్చే సంవత్సరం యంత్ర కార్యక్రమంలో మెకానికల్ ఇండస్ట్రీ ట్రైనింగ్ కార్యక్రమాన్ని కూడా ఏర్పాటు చేసి, ఏ1 మరియు మెకానికల్ టెక్నాలజీల మధ్య సమతుల్యత సాధించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.రైతుల కోసం నిర్వహిస్తున్న డ్రోన్ టెక్నాలజీ అవగాహన కార్యక్రమానికి ణష్ణుంష్ణు ణతీశీఅవం, ఎఎనవతీఖిఎిన సంస్థ సహకారం అందిస్తోంది. రైతులకు డ్రోన్ల వినియోగం, వ్యవసాయంలో వాటి ప్రయోజనాలు, ఆధునిక వ్యవసాయ వద్ధతులపై ఉచితంగా అవగాహన కల్పించడంతో పాటు ప్రదర్శనలు, శిక్షణ అందించనున్నారు. ంయత్ర 2ఖ26 ద్వారా విద్యార్థులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పించడంతో పాటు, పరిశ్రమలు, విద్యాసంస్థలు మరియు వ్యవసాయ రంగం మధ్య సాంకేతిక అనుసంధానాన్ని పెంపొందించడమే ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.

నిరుద్యోగులకు ఉపయుక్తంగా ఉండే పుస్తకాలను అందించడమే లక్ష్యం

-22.50 లక్షల విలువైన పుస్తకాలు అందుబాటులోకి తేవడం ఆనందదాయకం

-జిల్లా గ్రంథాలయ చైర్మన్ దాసరి భాను ప్రకాష్

పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 25

నిరుద్యోగులకు ఉపయుక్తంగా ఉండే పుస్తకాలను అందించడమే లక్ష్యంగా 22 పాయింట్ 50 లక్షల విలువైన పుస్తకాలను అందుబాటులోకి తేవడం ఆనందదాయకమని కడప జిల్లా గ్రంథాలయ చైర్మన్ దాసరి భాను ప్రకాష్ పేర్కొన్నారు. శుక్రవారం పులివెందులలోని గ్రంథాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో భాను ప్రకాష్ మాట్లాడుతూ నిరుద్యోగుల పక్షాన నిలబడాలన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని, రానున్న రోజుల్లో నిరుద్యోగ యువతకు అవసరమైన వనరులను సమకూర్చడంలో గ్రంథాలయాలు ముందుంటాయని, ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకున్నప్పుడు దాన్ని సాధించడంలో ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని, నిరుద్యోగ యువతకు అవసరమైన పుస్తకాలను అందించాలన్న ఆలోచనలో భాగంగా రాష్ట్ర గ్రంథాలయ శాఖకు విన్నవించిన వినతుల మేరకు పుస్తకాలు రావడం మంచి పరిణామం నా సొంత గ్రామం అయినటువంటి పులివెందుల





నుండి ఇటువంటి కార్యక్రమం మొదలుపెట్టడం ఆనందదాయకమని, మొదటి విడత లోనే గ్రూప్ వన్ గ్రూప్ టు డీఎస్సీ కానిస్టేబుల్ మరియు బ్యాంకింగ్ సెక్టార్ లో విజయాలు సాధించి అవసరమైన పుస్తకాలను అందుబాటులో తేవడం జరిగిందని, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మానవ వనరుల శాఖ మంత్రి లోకేష్, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ చొరవతో కూటమి ప్రభుత్వం నిరుద్యోగుల పక్షాన నిలవాలన్న ఆలోచనతో మంచి పుస్తకాలను అందుబాటులో ఉంచడం ద్వారా నిరుద్యోగ యువతకు విలువైనటువంటి పుస్తకాలను గ్రంథాలయాల ద్వారా అందుబాటులో ఉంచి వారిని విజేతలుగా నిలపాలన్న ఆలోచనను ఆచరణ రూపంలో అమలు వరుస్తున్నామన్న విషయానికి ఇదే ఉదాహరణ అని, ఈ రకమైన ఆలోచనను అందుబాటులోకి తెచ్చేందుకు కృషిచేసిన గ్రంథాలయ సిబ్బందికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పులివెందుల నియోజకవర్గ పరిధిలోని గ్రంథాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు తగిన ప్రాధాన్యత కల్పిస్తాం.



-కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్తాం --

-జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి

పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 25

రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులను సన్నద్ధం చేయడం, క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి సూచించారు. ఈ సందర్భంగా శుక్రవారం తన నివాసం వద్దకు వచ్చిన ప్రతి కార్యకర్తను ఆప్యాయంగా పలకరిస్తూ సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ అవినాష్ రెడ్డి



మాట్లాడుతూ, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమర్థవంతంగా ఎదుర్కొంటుందని. పార్టీకి ప్రజాబలం, కార్యకర్తల బలం ఉందని, ప్రతి నాయకుడు, కార్యకర్త సమన్వయంతో పనిచేసి పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.లి వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు, పాలనలోని వైఫల్యాలను ప్రజలకు వివరించాలని సూచించారు.లి అక్రమ కేసులకు కార్యకర్తలు ఎవరూ భయపడాల్సిన అవసరం



లేదు. ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుంది'' అని నాయకులు భరోసా ఇచ్చారు. అధికారం శాశ్వతం కాదని, అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సిన బాధ్యత ఉందని ఎంపీ అవినాష్ రెడ్డి పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు పూర్తవుతున్నా. పులివెందుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎన్ని నిధులు తీసుకొచ్చారో కూటమి నాయకులు ప్రజలకు వివరించాలి, ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

రేకలకుంట కొండల్లో అక్రమ గాలిమరల నిర్మాణాలు నిలిపివేయాలి

-అనుమతులు లేని కంపెనీపై చర్యలు తీసుకోవాలి

-డిప్యూటీ తహసీల్దార్కు సిపిఐ వినతి

బ్రహ్మం గారి మఠం కదిలించే వార్త సెప్టెంబర్ 25

మండలంలోని రేకలకుంట పరిధిలో కొండ ప్రాంతాల్లో ప్రభుత్వ అనుమతులు లేకుండా చేపడుతున్న గాలిమరల (విండ్ మిల్స్) నిర్మాణ పనులను తక్షణమే నిలిపివేసి, సంబంధిత కంపెనీపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం డిప్యూటీ తహసీల్దార్కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి పెద్దుల్లపల్లి ప్రభాకర్ మాట్లాడుతూ.. రేకలకుంట కొండల్లో గాలిమరల ఏర్పాటుకు అవసరమైన భూమి, పర్యావరణ, అటవీ, రెవెన్యూ శాఖల అనుమతులు ఉన్నాయో లేదో అధికారులు సమగ్రంగా తనిఖీ చేయాలన్నారు. అనుమతులు లేకపోతే పనులను నిలిపివేసి, కంపెనీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలన్నారు. కొండలను చదును చేయడం, భారీ యంత్రాలు వాడటం, చెట్లను నరికివేయడం వల్ల పర్యావరణానికి, స్థానికుల జీవనాధారానికి తీవ్ర నష్టం జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ శాఖలు సంయుక్తంగా క్షేత్రస్థాయి పరిశీలన జరిపి, అక్రమ నిర్మాణాలను తొలగించాలని, వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి సోమిరెడ్డిపల్లి నారాయణ, ఏఐవైఎఫ్ ఏరియా కార్యదర్శి గుడిమె నురేష్, సుమంత్ తదితరులు పాల్గొన్నారు.



అడిగిన వెంటనే స్పందన.. ధర్మవరం పాలిటెక్నిక్కు 4 ఏసీలు, విద్యార్థినులకు 35 సైకిళ్లు





-ధర్మవరం పాలిటెక్నిక్కు 4 ఏసీలు.. విద్యార్థినులకు 35 సైకిళ్లు

-సంస్కృతి సేవా సమితి సహకారంతో మంత్రి సత్యకుమార్ యాదవ్ చొరవ..

ధర్మవరం, కదిలించే వార్త, సెప్టెంబరు 25:--

ధర్మవరం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు, కళాశాల సిబ్బంది అవసరాలను గుర్తించి రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. సంస్కృతి సేవా సమితి సహకారంతో శుక్రవారం ధర్మవరం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు నాలుగు ఏసీలను, విద్యార్థినులకు 35 సైకిళ్లను అందించారు. ఇటీవల ధర్మవరం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను మంత్రి సత్యకుమార్ యాదవ్ సందర్శించిన సందర్భంగా కళాశాల అధ్యాపకులు, సిబ్బంది కళాశాల అవసరాలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా కంప్యూటర్ ల్యాబ్లో ఏసీల అవసరం ఉందని, విద్యార్థినులకు కళాశాలకు రాకపోకల విషయంలో ఇబ్బందులు ఉన్నందున వారి విద్యాభ్యాసానికి ఉపయోగపడేలా సైకిళ్లు అందించాలని కోరారు. కళాశాల సిబ్బంది చేసిన విజ్ఞప్తిపై మంత్రి సానుకూలంగా స్పందించి, విద్యార్థుల విద్యాభ్యాసానికి అవసరమైన సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకున్నారు. ఇందులో భాగంగా సంస్కృతి సేవా సమితి సహకారంతో నాలుగు ఏసీలను కళాశాలకు అందించడంతో పాటు, 35 మంది విద్యార్థినులకు సైకిళ్లను పంపిణీ చేశారు. కంప్యూటర్ ల్యాబ్లో ఏసీలు ఏర్పాటు చేయడం ద్వారా విద్యార్థులు సాంకేతిక విద్యను మరింత సౌకర్యవంతమైన వాతావరణంలో అభ్యసించేందుకు అవకాశం కలుగుతుంది. ముఖ్యంగా సాంకేతిక విద్యలో కంప్యూటర్ ఆధారిత శిక్షణకు ప్రాధాన్యం పెరుగుతున్న నేపథ్యంలో ల్యాబ్లో అవసరమైన సదుపాయాలను మెరుగుపరచడం ద్వారా విద్యార్థులకు మరింత అనుకూలమైన విద్యా వాతావరణం ఏర్పడుతుంది..

బిలియన్ లైఫ్ కేర్ తొలి ఉత్పత్తి ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డికి అందజేత





తొండూరు కదిలించే వార్త సెప్టెంబర్ 25

బిలియన్ లైఫ్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో తయారైన తొలి ఉత్పత్తిని కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డికి వైఎస్సార్సీపీ కడప జిల్లా ఉపాధ్యక్షులు డి.వి. శశికాంత్ రెడ్డి అందజేశారు. కంపెనీ కార్యకలాపాలు, ఉత్పత్తుల తయారీ ప్రక్రియ, సంస్థ భవిష్యత్ ప్రణాళికలకు సంబంధించిన వివరాలను ఈ సందర్భంగా డి.వి. శశికాంత్ రెడ్డి ఎంపీకి వివరించారు. కంపెనీకి సంబంధించిన పలు అంశాలపై వైఎస్ అవినాష్ రెడ్డి వివరాలు అడిగి తెలుసుకున్నారు. లియన్ లైఫ్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్లో తయారైన తొలి ఉత్పత్తిని ఎంపీకి అందజేసిన సందర్భంగా సంస్థకు సంబంధించిన తదువరి కార్యక్రమాలపై కూడా చర్చించినట్లు సమాచారం.ఈ కార్యక్రమంలో డి.వి. శశికాంత్ రెడ్డితో పాటు కంపెనీకి సంబంధించిన ప్రతినిధులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



వేముల క్రైం కదిలించే వార్త సెప్టెంబర్ 25:

వేముల మండలంలోని వేల్పుల గ్రామ గంగమ్మ గుడి వద్ద శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వేముల గ్రామానికి చెందిన నరసింహులు (50) మృతి చెందారు. మృతునికి ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. వేముల నుంచి పులివెందుల వైపు బైక్పై వెళ్తుండగా భూమయ్యగారిపల్లి క్రాస్, వేల్పుల గ్రామ గంగమ్మ గుడి సమీపంలో సడన్గా బైక్ బ్రేక్ వేయడం వల్ల నుమారు పది మీటర్ల దూరం కిందపడి ముందుకు వెళ్లడం వల్ల ఈ ప్రమాదం జరిగినట్లు సమాచారం. తీవ్రంగా గాయపడిన నరసింహులు అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి ఘటనపై దర్యాప్తు చేస్తున్నారు.

చౌడమాంబా కరుణించి కాపాడవమ్మ

-ప్రత్యేక అలంకారంలో చౌడేశ్వరి దేవి

పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 25



పులివెందుల పట్టణంలోని బ్రాహ్మణపల్లి రోడ్డు చౌడమ్మ వీధిలో కొలువైన శ్రీ రామలింగ చౌడేశ్వరి దేవస్థానంలో అమ్మవారికి శుక్రవారము పురస్కరించుకుని ఉదయస్తమాన ఆలయ ప్రధాన అర్చకులు ప్రవీణ్ స్వామి ఆధ్వర్యంలో అమ్మవారికి సుప్రభాత సేవ విశేష పంచా మృతాభిషేకం,కుంకుమార్చన ,మహా మంగళహారతి తదితర పూజా కైంకర్యాలు అనంతరం విశేష అలంకారంలో చౌడేశ్వరి అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు, శుక్రవారము కావున భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు.ఆలయున ఉదయం 10.30 గంటలకు రాహు కేతు పూజలు నిర్వహించారు. ఈ సందర్భముగా ఆలయ నిర్వాహకులు రాజేంద్రప్రసాద్ ,అర్చకులు ప్రవీణ్ స్వామి వారు అక్టోబర్ 11 నుండి 20 వరకు జరుగు దశరా శరన్నవరాత్రుల ఉత్సవములలో ఎవరైననూ కుంకుమార్చనలు అభిషేకాలు ఇతర పూజలు చేపించుకోదలచినవారు ఆలయ అర్చకులు మఠం.ప్రవీణ్ స్వామి వారిని సంప్రదించాలని తెలిపారు.ఆలయ ప్రాంగణం మొత్తము అమ్మవారి నామస్మరణతో జై చౌడమ్మ తల్లి కాపాడమ్మ అని మార్మోగాయి. .ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు ,భక్తదులందరూ పాల్గొన్నారు

పండిట్ దీన దయాల్ ఉపాధ్యాయ జయంతి



సింహాద్రిపురం కదిలించే వార్త సెప్టెంబర్ 25

పండిట్ దీన దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా సెప్టెంబర్ 25వ తేదీ 110వ జయంతి ఆర్టీసీ కార్గో సెంటర్ సింహాద్రిపురం బస్టాండ్ నందు నందు ఘనంగా జరుపు కోవడం అయినది.ఈ సందర్భంగా జిల్లాబిజెపి కిషన్ మోర్చా ఉపాధ్యక్షుడు కే లక్ష్మీనారాయణ రెడ్డి మాట్లాడుతూ తత్వవేత్త, ఆర్థిక వేత్త, పాత్రికేయుడు, నేటి రాజకీయ వాతావరణంలో చిన్న విషయాలు కూడా త్రివరా వివాదాలకు దారితీస్తున్నాయి. కానీ దీన దయాలజీ కాలంలో రాజకీయ ప్రత్యర్థి తో కూడా ఒక నైతిక బాధ్యత తో వ్యవహరించే సంస్కృతి ఉండేది . ఆయన చూపిన మార్గంలో నడవాలని కోరుకుంటున్నాను. అంత్యోదయ ఆయన ఆలోచన దేశవ్యాప్తంగా ప్రతి ఒక్కరికి ప్రతి ఇంటికి రేషన్ సరఫరా చేయడం జరుగుతున్నది. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఓబీసీ మోర్చా రామాంజనేయులు, మండల యువమోర్చా ప్రకాష్ మీడియా ఇంచార్జ్ బాలకృష్ణారెడ్డి, కూటమి నాయకులు విశ్వనాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు పలు సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరా లో అంతరాయంలి

వేముల కదిలించే వార్త సెప్టెంబర్ 25

నేడు శనివారం ఉదయం 8:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:30గంటల వరకు నల్లచెరువు పల్లె 132 కేవీ సబ్ స్టేషన్ నుంచి వచ్చే 33కేవీ గొల్లల గూడూరు వీడర్ లో సోలార్ పనులు జరుగుతున్న సందర్భంగా గొల్లల గూడూరు, పెద్దజుటూరు, భూమయ్యగారిపల్లె, రాచకుంటపల్లె సబ్స్టేషన్ పరిధిలోని పూర్తి స్థాయిలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని వేముల విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాసులు పేర్కొన్నారు. కావున విద్యుత్ వినియోగదారులు,ముఖ్యంగా రైతులు, ముందుగానే జాగ్రత్తలు తీసుకొని విద్యుత్ అధికారులకు సహకరించగలరని విద్యుత్ శాఖ ఏఈలి శ్రీనివాసులు తెలిపారు.

గృహప్రవేశ వేడుకలో పాల్గొన్న బహుజన చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు శివరామకృష్ణ



కదిలించే వార్త, మడకశిర, సెప్టెంబర్ 25:

మడకశిర మండలంలోని ఎల్లోటి గ్రామంలో బహు జన చైతన్య వేదిక నియోజకవర్గ అధ్యక్షులు హనుమంతు నూతన గృహప్రవేశ వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, బహుజన చైతన్య వేదిక నాయకులు పాల్గొని నూతన గృహస్తులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి బహుజన చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు శివరామకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై, నూతన గృహంలోకి ప్రవేశించిన హనుమంతు కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బహుజన చైతన్య వేదిక ప్రధాన కార్యదర్శి పెనుగొండ రవి, రాయలసీమ వాల్మీకి బాబు, ఉపాధ్యక్షులు చల్లావల్లి ఈశ్వర్, గౌరవ అధ్యక్షులు కదిరప్ప, మీడియా ఇన్చార్జి హనుమంతు, కల్లుమరి మధు తదితరులు పాల్గొన్నారు.

డ్రాఫ్ట్ పోలింగ్ స్టేషన్ల జాబితాపై అభ్యంతరాలు తెలపండి

-మున్సిపల్ కమిషనర్ తనూజ

పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 25



ప్రజల సౌకర్యం ఆయా ప్రభుత్వ కార్యాలయాల యందు ప్రచురించిన డ్రాఫ్ట్ పోలీస్ స్టేషన్లో జాబితా పై అభ్యంతరాలు లిఖితపూర్వకంగా పులివెందుల మున్సిపల్ కమిషనర్ కి తెలియజేయాలని మున్సిపల్ కార్యాలయం పత్రిక ప్రకటనలో తెలియజేశారు. శుక్రవారం పత్రిక మున్సిపల్ కార్యాలయం పత్రికలకు అందించిన సమాచారం మేరకు మున్సిపల్ ఎన్నికలు 2026 పురస్కరించుకుని రాష్ట్ర ఎన్నికల సంఘం వారి నోటిఫికేషన్ ప్రకారం పులివెందుల పరిపాలకు సంఘం నందు 40 వార్డులకు సంబంధించి వార్డుల వారిగా డ్రాఫ్ట్ పోలింగ్ స్టేషన్లను పురపాలక సంఘ కార్యాలయం, రెవెన్యూ డివిజన్ ఆఫీసర్ కార్యాలయం, తహసిల్దార్ కార్యాలయం, పోస్ట్ ఆఫీస్ మెయిన్ బ్రాంచ్, జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్, సబ్ రిజిస్టర్ ఆఫీస్, మరియు అన్ని స్వర్ణ వార్డు సచివాలయాల యందు ప్రజల సౌకర్యార్థం ప్రచురించబడినవని వాటిపై ఏవైనా అభ్యంతరాలు ఉన్నచో 26 9 2026 సాయంత్రం ఐదు గంటల లోపు కమీషనర్ పులివెందుల పురపాలక సంఘం వారికి రాతపూర్వకంగా తెలుపవలెనని విజ్ఞప్తి చేశారు.

విద్య, ఉపాధి సమస్యలు పరిష్కరించాలి

- పి ఆర్ ఎస్ వై ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ కన్నెలూరు శంకర్ డిమాండ్



కడప సెప్టెంబర్ 25 కదిలించే వార్త

విద్యారంగ సమస్యలను పరిష్కరించడంతో పాటు రాష్ట్రంలో పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని పి.ఆర్.ఎస్.వై.ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ కన్నెలూరు శంకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కడప బీసీ భవన్‌లో నిర్వహించిన పి.ఆర్.ఎస్.వై.ఎఫ్ ప్రథమ రాష్ట్ర మహాసభల రెండో రోజు ప్రతినిధుల సభలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని, పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు, వసతి సౌకర్యాల సమస్యలను పరిష్కరించాలని కోరారు. కడప ఉక్కు పరిశ్రమను సెయిల్ ఆధ్వర్యంలో పూర్తి చేసి స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, ప్రభుత్వ శాఖల్లో ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. సంక్షేమ వసతిగృహాల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపరచడంతో పాటు మెస్, కాస్మోటిక్ ఛార్జీలను పెంచాలని కోరారు. సూపర్ సిక్స్ హామీలను సంపూర్ణంగా అమలు చేయాలని, నిరుద్యోగ భృతి, ఆడబిడ్డ నిధి తదితర హామీలను అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి.ఆర్.ఎస్.వై.ఎఫ్ రాష్ట్ర, జిల్లా నాయకులు ఓరుగంటి నాగేంద్రబాబు, పి. వెంకటరమణ, రఘునాథ్, సాయినాథ్ రెడ్డి, హరికృష్ణారెడ్డి, వేణు, వెంకటప్రసాద్, సతీష్, కృష్ణ, సునీల్, అశోక్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

వీ యన్ పల్లి లో వీ ఆర్ ఏ ల సమ్మె కు వీ ఆర్ ఓ ల మద్దతు

కడప సెప్టెంబర్ 25 కదిలించే వార్త

సమస్య ల పరిస్కారం కొరకు గ్రామ రెవెన్యూ సహాయకులు చేస్తున్న సమ్మెకు వీరపునాయన పల్లి మండల గ్రామ రెవెన్యూ అధికారులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు వీ.ఆర్.ఏల డిమాండ్ లు న్యాయ మయినవి అని తెలిపారు. గ్రామలలో వీ ఆర్ ఏ ల విధులు చాలా ముఖ్యమయినవి అని అన్నారు. బ్రిటిష్ కాలం నుంచి విధులు నిర్వహిస్తున్న ఇప్పటికే వీఆర్ఏల జీవితాలు మారలేదని వారు అన్నారు. నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరుగుతున్న నేవథ్యంలో మా వీఆర్ఏలకు 11 వేల రూపాయలు వేతనం ఏ విధంగా సరిపోతుంది అని అన్నారు..ఈ కార్యక్రమం లో విఆర్ఓ లు రఫీ మల్లికార్జున, తరుణ్ బాబావలి, బాషా వలి, మహేష్, దొరబాబు, లివింగ్ స్టోన్ వీ ఆర్ ఏ జేఏసీ నాయకులు కొమ్మద్ది ఈశ్వరయ్య వెంకటసుబ్బయ్య శ్రీనివాస్ లు, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

పులివెందుల శిల్పారామంలో ఘనంగా పర్యాటక దినోత్సవ వేడుకలు



-శ్రీ సత్య సాయి బృందం ప్రత్యేక కోలాట ప్రదర్శన

పులివెందుల అర్బన్ కదిలించే వార్త సెప్టెంబర్ 25:

ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా సెప్టెంబర్ 27న స్థానిక శిల్పారామంలో ప్రత్యేక కోలాట ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు సాంస్కృతిక కార్యక్రమాల ఇన్‌చార్జి ఏవో విశ్వనాథ్ రెడ్డి,శిల్పారామం ఏవో సుధాకర్ సంయుక్తంగా వెల్లడించారు.?నంది అవార్డు గ్రహీత శ్రీ సత్య సాయి కోలాట బృందం ఆధ్వర్యంలో మాస్టర్ ఆర్.సువర్ణ నేతృత్వంలో సుమారు 40 మంది కళాకారులు ఈ సంప్రదాయ నృత్యాన్ని ప్రదర్శించనున్నారు.?ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ విశిష్ట జానపద కళలు,సంస్కృతి సంప్రదాయాలను పర్యాటకులకు పరిచయం చేయడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ఇలాంటి సంప్రదాయ కళారూపాలను ప్రోత్సహించడం ద్వారా అటు గ్రామీణ కళాకారులకు గుర్తింపు దక్కడంతో పాటు,ఇటు శిల్పారామానికి వచ్చే సందర్శకులకు మన సాంస్కృతిక వైభవాన్ని ప్రత్యక్షంగా తిలకించే అరుదైన అవకాశం లభిస్తుందని తెలిపారు.?ఈ ప్రత్యేక ప్రదర్శనకు స్థానిక ప్రజలు,పర్యాటకులు, కళాభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని వారు కోరారు.విత్ర సమర్పణ చేపట్టారు. ఈ సందర్భంగా అమ్మవారి మూలమూర్తి, ఉత్సవమూర్తులు, ఉప ఆలయాలు, పరివార దేవతలు, విమాన ప్రాకారం, ధ్వజస్తంభానికి పవిత్రాలను సమర్పించారు. సాయంత్రం 6 నుంచి రాత్రి 8 గంటల వరకు యాగశాలలో వైదిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమంలో టీటీడీ జేఈవో డా. ఎ. శరత్, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, ఆలయ డెప్యూటీ ఈవో హరింద్రనాథ్, ఏఈవో దేవరాజులు, ఏవీఎస్వో శ్రీహరిరావు, సూపరింటెండెంట్లు సురేష్, రమేష్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్లు చలపతి, లక్ష్మీకాంతం, ఇతర అధికారులు, అర్చకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

పులివెందుల మున్సిపాలిటీలో ట్రైబల్ పాఠశాలకు స్థలం కేటాయించండి

-మాజీ పట్టణ అధ్యక్షుడు బ్రాహ్మణపల్లి వెంకటరామిరెడ్డి అధికారులకు వినతి



పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 25

పులివెందుల మున్సిపాలిటీలో బ్రాహ్మణవల్లి రోడ్డు సమీపంలో ఒక ప్రైవేటు బిల్డింగులో నెలకు 1,50,000 గుత్తా చెల్లిస్తూ ట్రైబల్ స్కూల్ నిర్వహిస్తున్నారని, ఈ విధంగా ప్రజాధనాన్ని దుర్వినియోగం కాకుండా ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలని అధికారులను శుక్రవారం మాజీ పట్టణ అధ్యక్షుడు బ్రాహ్మణవల్లి వెంకటరామిరెడ్డి కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రైబల్ స్కూల్ ఏర్పాటుకు పులివెందుల మున్సిపాలిటీలో స్థలాన్ని కేటాయించి బిల్డింగ్ ఏర్పాటు చేయాలని ఆయన అధికారులను కోరారు. ప్రైవేటు బిల్డింగులో పాఠశాలను నడవడం వల్ల ప్రభుత్వానికి లక్షల రూపాయలు నష్టం వాటిల్లుతుందన్నారు. వెంటనే అధికారులు స్పందించే ట్రైబల్ స్కూలుకు స్థలాన్ని కేటాయించాలని ఆయన వారిని కోరారు.

27న అంతర్జాతీయ బాల్య వివాహాల నిర్మూలన దినోత్సవం

-జే ఆర్ సి సంస్థ డైరెక్టర్ భానుజ

కడప సెప్టెంబర్ 25 కదిలించే వార్త

బాల్య వివాహాల నిర్మూలన కోసం క్షేత్రస్థాయిలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్న రూరల్ అండ్ ఎన్విరాన్‌మెంట్ డెవలప్‌మెంట్ సొసైటీ (రెడ్స్), నవంబర్ 27ను బాల్య, బలవంతపు వివాహాల నిర్మూలనకు అంతర్జాతీయ దినోత్సవంగా ప్రకటిస్తూ ఐక్యరాజ్యసమితి తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తుందని జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ (జె.ఆర్.సి) భాగస్వామ్య సంస్థగా రెడ్స్ డైరెక్టర్ సి. భానుజ పేర్కొన్నారు. శుక్రవారం ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ సంస్థకు ప్రపంచ స్థాయిలో గుర్తింపు లభించడం గర్వకారణమని తెలిపారు. బాల్య వివాహాల నిర్మూలనకు క్షేత్రస్థాయిలో మరింత కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. 2024 నుంచి రెడ్స్ ఆధ్వర్యంలో కడప జిల్లాలోని 50 గ్రామాలు, పాఠశాలలు, పంచాయతీల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. 1,500 కుటుంబాలకు ఇంటింటి ప్రచారం, 73,074 మందితో బాల్య వివాహాల వ్యతిరేక ప్రతిజ్ఞలు చేయించారు. బాల్య వివాహాల ముప్పు ఎదుర్కొంటున్న 5,801 కుటుంబాలను అలాగే 61 మంది బాలకార్మికులను గుర్తించి సంబంధిత శాఖల సహకారంతో రక్షించి, కొందరిని పాఠశాలలు, హాస్టళ్లు, నైపుణ్యాభివృద్ధి కేంద్రాల్లో చేర్పించినట్లు తెలిపారు. ఈ ఏడాది 500 గ్రామాలను బాల్య వివాహ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. జె.ఆర్.సి వ్యవస్థాపకుడు భువన్ రిబు ప్రారంభించిన ప్రపంచవ్యాప్త ఉద్యమానికి 67 దేశాలు మద్దతు ఇవ్వగా, సియెర్రా లియోన్ ప్రవేశపెట్టిన తీర్మానాన్ని సెప్టెంబర్ 4న ఐక్యరాజ్యసమితి ఆమోదించింది. 2030 నాటికి బాల్య వివాహాలను పూర్తిగా



నిర్మూలించాలనే ప్రపంచ లక్ష్యంలో ఇది కీలక అడుగుగా భావిస్తున్నారు. సమావేశంలో నాలుగు జిల్లాల కోఆర్డినేటర్ అనిత, జిల్లా కోఆర్డినేటర్ శ్రీనివాసులు పాల్గొన్నారు. .... మాట్లాడుతున్న సంస్థ డైరెక్టర్ భానుజ....

శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో శాస్త్రోక్తంగా పవిత్ర సమర్పణ

తిరుపతి రూరల్ కదిలించే వార్త 25 సెప్టెంబర్

తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో జరుగుతున్న పవిత్రోత్సవాల్లో భాగంగా రెండో రోజైన శుక్రవారం శాస్త్రోక్తంగా పవిత్ర సమర్పణ కార్యక్రమం వైభవంగా జరిగింది. ఉదయం సుప్రభాత సేవతో అమ్మవారిని మేల్కొలిపి సహస్రనామార్చన, నిత్యార్చన నిర్వహించారు. అనంతరం ఉదయం 11.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పవిత్ర సమర్పణ చేవట్టారు. ఈ సందర్భంగా అమ్మవారి మూలమూర్తి, ఉత్సవమూర్తులు, ఉప ఆలయాలు, పరివార దేవతలు, విమాన ప్రాకారం, ధ్వజస్తంభానికి పవిత్రాలను సమర్పించారు. సాయంత్రం 6 నుంచి రాత్రి 8 గంటల వరకు యాగశాలలో వైదిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమంలో టీటీడీ జేఈవో డా. ఎ. శరత్, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, ఆలయ డెప్యూటీ ఈవో హరింద్రనాథ్, ఏఈవో దేవరాజులు, ఏవీఎస్వో శ్రీహరిరావు, సూపరింటెండెంట్లు సురేష్, రమేష్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్లు చలపతి, లక్ష్మీకాంతం, ఇతర అధికారులు, అర్చకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.





తిరుపతి జిల్లాలో ఘనంగా జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం. జిల్లా అధికారి బాలకృష్ణ నాయక్

తిరుపతి రూరల్ కదిలించే వార్త 25 సెప్టెంబర్

తిరుపతిలో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం 22వ విడత కార్యక్రమాన్ని ఈరోజు జువీ=న్లా హైస్కూల్, ఎం.ఆర్. పల్లి, తిరుపతి లో పండుగ వాతావరణంలో ఘనంగా ప్రారంభించారు. తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ముఖ్య అతిథిగా హాజరై ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆల్బెండజోల్ 400 మి.గ్రా. మాత్రలను అందజేశారు.ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ మరియు ప్రైవేట్ విద్యాసంస్థల్లోని విద్యార్థులతో పాటు అంగన్వాడీ కేంద్రాల్లోని అర్హులైన పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేస్తారని తెలిపారు. ఈరోజు నిర్వహించిన కార్యక్రమంలో మాత్రలు తీసుకోలేకపోయిన లేదా పాఠశాలకు హాజరు కాని పిల్లలను గుర్తించి, వారికి 05.10.2026న మాప్-అప్ డే సందర్భంగా ఆల్బెండజోల్ మాత్రలను అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. తిరుపతి జిల్లాలో ఈ విడతలో సుమారు 5,04,058 మంది పిల్లలు జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం ద్వారా లబ్ధి పొందేలా అధికారులు కార్యాచరణ రూపొందించారని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు ఆరోగ్య సిబ్బంది/శిక్షణ పొందిన సిబ్బంది సూచనల మేరకు ఆల్బెండజోల్ మాత్రను వేయించాలని సూచించారు. “ఆరోగ్యవంతమైన బాల్యం -- నులిపురుగుల రహిత బాల్యం” లక్ష్యంతో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని విజయవంతం చేయాలని అధికారులు ప్రజలకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మరియు విద్యాసంస్థల యాజమాన్యాలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బాలకృష్ణ నాయక్ , జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ కుమార్ , రాష్ట్ర పర్యవేక్షణ అధికారి జోనల్ మలేరియా అధికారి డా. నిర్మల్ అలెగ్జాండర్ , ఆర్ ఐ ఓ గోపాల్ రెడ్డి, జిల్లా ప్రోగ్రామ్ అధికారి డా. రెడ్డి ప్రసాద్ , వీజూ బాలాజీ , పాఠశాల



ప్రధానోపాధ్యాయులు హరినాథ్ రెడ్డి తో పాటు వివిధ లైన్ డిపార్ట్‌మెంట్ల అధికారులు, సిబ్బంది,తిరుపతి జిల్లాలో 504058 మంది పిల్లలకు గాను 487512 మంది పిల్లలకు ఈరోజు ఆల్బెండజల్ మాత్రలు వంపిణీ చేసినట్లు 96.7% కవరేజ్ అయినట్లు అధికారులు తెలిపారు ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు

ఏపీఎస్ఎస్‌డీసీ ఆధ్వర్యంలో గ్రీన్‌పాన్‌ల్ ఇండస్ట్రీస్‌లో 23 ఉద్యోగాలకు ప్రత్యక్ష ఇంటర్వ్యూలు

తిరుపతి కలెక్టరేట్ కదిలించే వార్త 25 సెప్టెంబర్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ వారి ఆధ్వర్యంలో ఇండస్ట్రీస్ స్కిల్ కనెక్ట్ డ్రైవ్ లో భాగంగా తిరుపతి జిల్లాలోని మరియు ఇతర ప్రాంతాల్లో ఉన్న నిరుద్యోగ యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలను కల్పించడం కోసం ప్రముఖ పారిశ్రామిక సంస్థ (గ్రీన్ పానెల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్)లో వివిధ విభాగాల్లో మొత్తం.23 ఉద్యోగ ఖాళీల భర్తీకి ప్రత్యక్ష ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ ఉద్యోగ నియామక ప్రక్రియలో ఫ్రెషర్స్‌తో పాటు సంబంధిత రంగాల్లో 2 నుంచి 10 సంవత్సరాల అనుభవం కలిగిన అభ్యర్థులకు కూడా పోస్టును బట్టి అవకాశాలు అందుబాటులో ఉన్నాయని ఆర్. లోకనాథం జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి, తిరుపతి జిల్లా వారు తెలిపినారు.

- ఉద్యోగ ఖాళీల వివరాలు

గ్రీన్‌పాన్‌ల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్‌లో క్రింది విభాగాల్లో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయి: మిషినిస్ట్ సాంకేతిక నిపుణులు వెల్డర్లు రిగ్గర్లు విద్యుత్ సాంకేతిక నిపుణులు సహాయకులువిద్యుత్ ఆటోమేషన్ -- అసిస్టెంట్ మేనేజర్లు లాజిస్టిక్స్ -- సూపర్‌వైజర్లు కెమిస్టులు గ్రాడ్యుయేట్ ఇంజినీర్ ట్రైనీలు విద్యార్హతలుఅభ్యర్థులు క్రింది విద్యార్హతల్లో ఏదో ఒకటి కలిగి ఉండాలి: ఐటీఐ -- ఫిట్టర్, ఐటీఐ -- ఎలక్ట్రికల్, ఐటీఐ/ఇంటర్మీడియట్, ఏదైనా డిగ్రీ, బీఎస్సీ -- కెమిస్ట్రీ, బీటెక్ -- ఈసీఈ, ఈఈఈ, మెకానికల్. ఉద్యోగ వివరాలు మొత్తం ఖాళీలు: 23 వేతనం: సంవత్సరానికి రూ.2.10 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు వయస్సు 20 నుంచి 35 సంవత్సరాలుఅభ్యర్థులు: పురుషులు మాత్రమే అనుభవం:ఫ్రెషర్స్ నుంచి 2--10 సంవత్సరాల అనుభవం వరకు, పోస్టును బట్టి ప్రత్యక్ష ఇంటర్వ్యూ వివరాలు తేదీ ఉ దినం. 29-09-2026 ఉ మంగళవారం నివేదించాల్సిన సమయం: ఉదయం 8:30 గంటల నుంచి ఇంటర్వ్యూ వేదిక: పీ/o Greenpanel Industries Limited Survey No. 97/1, 98/1, 99/1, Routhusuramala (Village), Tottambedu Mandal, Srikalahasthi, Tirupati District, Andhra Pradesh. ఆన్‌లైన్ నమోదు తప్పనిసరి ఇంటర్వ్యూకు హాజరయ్యే అర్హత కలిగిన అభ్యర్థులు ముందుగా నైపుణ్యం పోర్టల్ లో తమ వివరాలను నమోదు చేసుకోవాలని అధికారులు సూచించారు. నమోదు వెబ్‌సైట్: naipunyam.ap.gov.in సంప్రదించవలసిన సంబర్లు 9000109045 । 6303578886 । 99888533356లి తిరుపతి జిల్లా మరియు వరిసర ప్రాంతాల్లోని అర్హత కలిగిన నిరుద్యోగ యువత, ఫ్రెషర్స్, ఐటీఐ, ఇంటర్మీడియట్, డిగ్రీ, బీఎస్సీ, బీటెక్ విద్యార్హతలు కలిగిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారుం



శిక్షణ పూర్తి చేసుకున్న పోలీసులకు “సమాచార దీపిక” పంపిణీ

తిరుపతి రూరల్ కదిలించే వార్త 25 సెప్టెంబర్

తిరుపతిలో రూరల్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీసు అధికారుల సంఘం ఆధ్వర్యంలో, రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ శ్రీ హరీష్ కుమార్ గుప్తా, ఐపీఎస్ ఆదేశాల మేరకు, తిరువతి పోలీసు శిక్షణ కళాశాలలో శిక్షణ పూర్తి చేసుకున్న సుమారు 600 మంది పోలీసు సిబ్బందికి “సమాచార దీపికలు” పంపిణీ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. పాసింగ్ అవుట్ పరేడ్ సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రీడలు మరియు యువజన సంక్షేమ శాఖ మంత్రి ముడివల్లి రాంప్రసాద్ శిక్షణ పూర్తి చేసుకుని విధుల్లోకి వెళ్లనున్న పోలీసు సిబ్బందికి సమాచార దీపికలను పంపిణీ చేశారు. ఈ “సమాచార దీపిక”లో పోలీసు సిబ్బందికి ఉపయోగపడే ముఖ్యమైన సమాచారం పొందుపరచబడింది. ముఖ్యంగా ప్రభుత్వ ఉత్తర్వులు, రివార్డులు, సంక్షేమ వథకాలు, ఆరోగ్య భద్రత, భద్రతా పథకాలు, పోలీసు సంక్షేమానికి సంబంధించిన అంశాలు తదితర వివరాలను ఇందులో పొందుపరిచారు కొత్తగా విధుల్లోకి ప్రవేశిస్తున్న పోలీసు



సిబ్బందికి ఈ సమాచార దీపిక ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తిరువతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని , పోలీసు శిక్షణ కళాశాల ప్రిన్సిపాల్ , ఇతర ఉన్నత పోలీసు అధికారులు, జిల్లా పోలీసు అధికారుల సంఘం నాయకులు సోము,శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీసు అధికారుల సంఘం ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది సంక్షేమం, వారి హక్కులు, ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించేందుకు “సమాచార దీపిక”లను అందించడం అభినందనీయమైన కార్యక్రమంగా నిలిచింది పోలీసు ఉన్నది అధికారులు పాల్గొన్నారు.

కళ్యాణి డ్యాంను పరిశీలించిన కమిషనర్ ఎం.జయకృష్ణ

తిరుపతి కార్పొరేషన్ కదిలించే వార్త 25 సెప్టెంబర్

తిరుపతి నగరానికి ప్రధాన తాగునీటి వనరు అయిన కళ్యాణి డ్యాంను శుక్రవారం నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.జయకృష్ణ సిబ్బందితో కలిసి సందర్శించారు. ప్రస్తుతంకళ్యాణి డ్యాంను పరిశీలించిన కమిషనర్ ఎం.జయకృష్ణ తిరుపతి నగరానికి ప్రధాన తాగునీటి వనరు అయిన కళ్యాణి డ్యాంను శుక్రవారం నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.జయకృష్ణ సిబ్బందితో కలిసి సందర్శించారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాల నేపథ్యంలో డ్యాంలో నీటి నిల్వలు, ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. నగరానికి తాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నీటి నాణ్యతను ఎప్పటికప్పుడు పరీక్షించాలని, పంపింగ్ వ్యవస్థను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. కమిషనర్ వెంట సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్యాంసుందర్, డి ఈ మధు మరియు సిబ్బంది పాల్గొన్నారు. కురుస్తున్న వర్షాల నేపథ్యంలో డ్యాంలో నీటి నిల్వలు, ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. నగరానికి తాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నీటి నాణ్యతను ఎప్పటికప్పుడు పరీక్షించాలని, పంపింగ్ వ్యవస్థను సిద్ధంగా ఉంచుకోవాలని



సూచించారు. కమిషనర్ వెంట సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్యాంసుందర్, డి ఈ మధు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

అంత్యోదయ స్ఫూర్తితో ప్రతి ఒక్కరి అభ్యున్నతికి కృషి చేయాలి

-పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ్ ఆశయాలు నేటి తరానికి మార్గదర్శకం

-ధర్మవరం కాలేజ్ నర్కిల్‌లో ఘనంగా 110వ జయంతి వేడుకలు..

పాల్గొన్న మంత్రి సత్యకుమార్ యాదవ్

ధర్మవరం, కదిలించే వార్త, సెప్టెంబరు 25:--

సమాజంలోని చివరి వరుసలో ఉన్న వ్యక్తికి అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందించాలనే అంత్యోదయ స్ఫూర్తి, వ్యక్తి--సమాజం--దేశం సమగ్ర అభివృద్ధిని కాంక్షించిన ఏకాత్మ మానవవాదం పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ్ ఆలోచనలకు ప్రతీకలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం నియోజకవర్గ శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ్ 110వ జయంతి సందర్భంగా శుక్రవారం ధర్మవరం కాలేజ్ నర్కిల్ వద్ద నిర్వహించిన జయంతి కార్యక్రమంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బీజేపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. చిన్న వయసులోనే అనేక వ్యక్తిగత కష్టాలను ఎదుర్కొన్నప్పటికీ వాటిని అధిగమించి దేశసేవకు తన జీవితాన్ని అంకితం చేశారని, భారతీయ జనసంఘ్‌ను దేశవ్యాప్తంగా బలోపేతం చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు.





ఆయన ఆలోచనలు, రచనలు, సంస్థాగత నిర్మాణంలో చేసిన కృషి భారత రాజకీయ, సామాజిక చింతనలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించాయని తెలిపారు. సమాజంలోని చివరి వ్యక్తి వరకు అభివృద్ధి ఫలాలు చేరాలి అనే అంత్యోదయ భావనను దీనదయాళ్ ఉపాధ్యాయ్ బలంగా ముందుకు తీసుకెళ్లారని మంత్రి పేర్కొన్నారు. పేదలు, బలహీన వర్గాలు, అట్టడుగు ప్రజల సంక్షేమమే సమగ్ర అభివృద్ధికి ప్రామాణికంగా ఉండాలన్న ఆయన ఆలోచన నేటికీ ప్రాధాన్యతను కలిగి ఉందన్నారు. ఆయన ప్రతిపాదించిన ఏకాత్మ మానవవాదం వ్యక్తి, సమాజం, దేశం మధ్య సమన్వయాన్ని, సమగ్ర అభివృద్ధిని ప్రతిపాదించిందని వివరించారు. దీనదయాళ్ ఉపాధ్యాయ్ చూపిన మార్గంలో నడుస్తూ సమాజంలోని ప్రతి వర్గానికి అభివృద్ధి, సంక్షేమ అవకాశాలు అందేలా కృషి చేయడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. దేశసేవ, సమాజసేవ, నిస్వార్థ ప్రజాసేవకు ఆయన జీవితం ఒక ఆదర్శమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొని పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ్‌కు ఘనంగా నివాళులర్పించారు.

బీసీల సామాజిక అవసరాలకు శాశ్వత వేదిక.. ఎల్.సి.కె.పురంలో రూ.కోటి వ్యయంతో బీసీ భవనం









-ఎంపీ లాడ్స్ నిధులతో నిర్మాణం.. మూడు నెలల్లో పూర్తి చేయాలని లక్ష్యం

-బీసీ కుటుంబాల శుభకార్యాలు, సమావేశాలు, సామాజిక కార్యక్రమాలు, నైపుణ్య శిక్షణకు వేదికగా భవనం

-భవిష్యత్‌లో మరింత విస్తరించి 300--400 మందితో కార్యక్రమాలు నిర్వహించేలా అభివృద్ధి చేస్తాం

-- మంత్రి సత్యకుమార్ యాదవ్

ధర్మవరం, కదిలించే వార్త, సెప్టెంబరు 25:--

ధర్మవరం పట్టణంలోని ఎల్.సి.కె.పురం ప్రాంతంలో బీసీల సామాజిక అవసరాలకు ఉపయోగపడేలా రూ.కోటి వ్యయంతో బీసీ సామాజిక భవనం నిర్మించనున్నట్లు రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం నియోజకవర్గ శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్ తెలిపారు. శుక్రవారం ఎల్.సి.కె.పురం ప్రాంతంలో నూతనంగా నిర్మించనున్న బీసీ సామాజిక భవనానికి ఆయన శంకుస్థాపన చేశారు. బీసీ వర్గాల కుటుంబాలు తమ కార్యక్రమాలను నిర్వహించుకునేందుకు ఒక సొంత వేదిక ఉండాలనే ఉద్దేశంతో ఈ భవనాన్ని నిర్మిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఎంపీ లాడ్స్ నిధుల కింద రూ.కోటి మంజూరు కావడం ద్వారా ఈ భవన నిర్మాణానికి మార్గం సుగమమైందని చెప్పారు. ఎంపీ లాడ్స్ నిధుల నుంచి ఎంపీలు బి. సత్యనారాయణ, ఆర్. కృష్ణయ్య చెరో రూ.50 లక్షల చొప్పున కోటి రూపాయలు కేటాయించేందుకు ముందుకు వచ్చారని మంత్రి వివరించారు. ఎల్.సి.కె.పురం ప్రాంతంలో అందుబాటులో ఉన్న సుమారు రెండు సెంట్ల స్థలంలో ఈ భవన నిర్మాణాన్ని చేపడుతున్నట్లు మంత్రి తెలిపారు. పట్టణంలో అభివృద్ధి కార్యక్రమాలకు అవసరమైన స్థలాల కొరత ఉన్న నేపథ్యంలో అందుబాటులో ఉన్న స్థలాలను ప్రజలకు ఉపయోగపడే విధంగా వినియోగించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. బీసీ కుటుంబాల్లో చిన్నచిన్న సమావేశాలు, శుభకార్యాలు, సామాజిక కార్యక్రమాలు, మహిళలకు సంబంధించిన కార్యక్రమాలు, నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు ఈ భవనం ఎంతగానో ఉపయోగపడుతుందని మంత్రి పేర్కొన్నారు. భవిష్యత్‌లో అవసరమైన అదనపు నిధులను సమకూర్చుకుని భవనాన్ని మరింత విస్తరించే ఆలోచన కూడా ఉందన్నారు. తద్వారా బీసీ కుటుంబాలు తమ ఇంటి కార్యక్రమాలను సైతం నిర్వహించుకునేలా, 300--400 మంది వరకు పాల్గొనే చిన్నపాటి వివాహాలు, నిశ్చితార్థాలు, పుట్టినరోజులు, ఇతర కుటుంబ వేడుకలు నిర్వహించుకునే స్థాయిలో వసతులు కల్పించేందుకు కృషి చేస్తామని చెప్పారు. బీసీ సామాజిక భవనం కేవలం ఒక భవనంగా కాకుండా బీసీ కుటుంబాలన్నీ ఒకచోట కలుసుకునే సామాజిక వేదికగా ఉండాలి. మన కార్యక్రమాలను మన దగ్గరే నిర్వహించుకునే అవకాశం ఉండాలి. రాబోయే రోజుల్లో నైపుణ్య శిక్షణ కార్యక్రమాలను కూడా పెద్ద ఎత్తున చేపట్టేందుకు ఈ భవనాన్ని కేంద్రంగా ఉపయోగించుకోవచ్చు" అని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. ఈ భవన నిర్మాణాన్ని సుమారు మూడు నెలల్లో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు మంత్రి తెలిపారు. పనులను వేగవంతంగా పూర్తి చేసి వీలైనంత త్వరగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు.

బీసీలతో పాటు పట్టణంలోని ఇతర సామాజిక వర్గాల అవసరాలను కూడా దృష్టిలో ఉంచుకుని సామాజిక మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. మైనార్టీ సోదరుల కోసం సద్భావన భవనం నిర్మాణానికి కూడా నిధులు మంజూరవుతున్నాయని, అందుకు సంబంధించిన పనులను త్వరలో ప్రారంభించి ఆరు నెలల నుంచి ఏడాది వ్యవధిలో పూర్తి చేసేందుకు ప్రయత్నిస్తామని చెప్పారు. అలాగే ఎస్సీ సామాజిక భవనం కోసం కూడా స్థలాన్ని పరిశీలించినట్లు మంత్రి వెల్లడించారు. ప్రజలు తమ కుటుంబ కార్యక్రమాలను, సామాజిక కార్యక్రమాలను సొంత ప్రాంతంలోనే నిర్వహించుకునేలా అవసరమైన వేదికలను కల్పించడమే లక్ష్యం. అందరూ ఒకచోట కలుసుకుని కుటుంబ సభ్యుల్లా సోదరభావంతో కార్యక్రమాలు నిర్వహించుకునే వాతావరణం ఏర్పడాలి. అందుకు సామాజిక భవనాలు ఎంతో ఉపయోగపడతాయి" అని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ధర్మవరం పట్టణంలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి పేర్కొన్నారు. పట్టణంలో రహదారులు, డ్రైనేజీలు, తాగునీటి వసతులు, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు వివిధ పథకాల కింద వనులు చేపడుతున్నామని, భవిష్యత్‌లో ధర్మవరం పట్టణాన్ని ప్రజలకు మరింత సౌకర్యవంతమైన నివాస ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు చర్యలు కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, ఆర్డిఓ రాంభూపాల్ రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ ఉమామహేశ్వరరావు, ఈ.ఈ. సాయి కృష్ణ, డి. ఈ లు వీరేష్, ప్రభాకర్ దాస్, టి పి ఆర్ ఓ విజయభాస్కర్, బీసీ నాయకురాలు జయశ్రీ, పట్టణ అధ్యక్షులు జింక చంద్ర, రూరల్ మండల అధ్యక్షులు గొట్లూరు చంద్ర, సత్య సాయి జిల్లా ఓబిసి మోర్చా అధ్యక్షులు అనిల్, డిష్ రాజు, అంబటి సతీష్, కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కష్టం వచ్చిన వేళ ప్రభుత్వం తోడు.. సీఎంఆర్ఎఫ్ చెక్కులు స్వయంగా అందించిన మంత్రి సత్యకుమార్







-ఆపద వేళ అండగా.. ఆరోగ్య కష్టాల్లో ఆర్థిక భరోసాగా సీఎంఆర్ఎఫ్..

-అనారోగ్య బాధితులకు ఆర్థిక భరోసా.. 37 మందికి రూ.21.96 లక్షల సీఎంఆర్ఎఫ్ సాయం

37 మంది లబ్ధిదారులకు రూ.21.96 లక్షల చెక్కులు అందజేసిన మంత్రి సత్యకుమార్ యాదవ్

ధర్మవరం, కదిలించే వార్త, సెప్టెంబరు 25:--

అనారోగ్యం ఒక కుటుంబాన్ని ఆర్థికంగా కుదేలు చేయకుండా, వైద్య చికిత్స కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి (జవీ=ఖీ) ద్వారా ప్రభుత్వం అండగా నిలుస్తోందని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం నియోజకవర్గ శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబాలకు వైద్యం ఒక సవాలుగా మారిన సమయంలో ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయం వారికి ఎంతో ఊరటనిస్తుందని ఆయన తెలిపారు. ధర్మవరం పట్టణంలోని ఎన్డీఏ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ముఖ్యమంత్రి సహాయ నిధి (జవీ=ఖీ) చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ పాల్గొని నియోజకవర్గానికి చెందిన 37 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.21,96,570 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను స్వయంగా అందజేశారు. చెక్కులను అందజేసే సందర్భంగా లబ్ధిదారులతో మంత్రి ఆత్మీయంగా మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితులు, చికిత్స వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ సహాయం అందుతున్న తీరుపై వారితో మాట్లాడి, వారి కుటుంబ పరిస్థితులను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ... ఒక కుటుంబంలో అనారోగ్యం వచ్చినప్పుడు వైద్య సమస్యతో పాటు ఆర్థిక సమస్య కూడా ఎదురవుతుందని, అలాంటి సమయంలో ప్రభుత్వం అండగా నిలవడం అత్యంత అవసరమని అన్నారు. వైద్యం చేయించుకోవడానికి డబ్బు లేక ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అందే ఆర్థిక సహాయం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రజల కష్టాలను కేవలం తెలుసుకోవడమే కాకుండా, వారికి సాధ్యమైనంత మేరకు పరిష్కారం చూపించడమే ప్రజాప్రతినిధిగా తన బాధ్యత అని పేర్కొన్నారు. ఆరోగ్య సమస్యతో బాధపడుతున్న కుటుంబానికి ప్రభుత్వం అందించే ప్రతి రూపాయి ఒక ఆర్థిక సహాయం మాత్రమే కాదని, ఆ కుటుంబానికి ధైర్యం ఇచ్చే భరోసా అని మంత్రి అన్నారు. చికిత్స సమయంలో కుటుంబ సభ్యులు మానసికంగా, ఆర్థికంగా కుంగిపోకుండా ప్రభుత్వం అండగా ఉందనే నమ్మకం కల్పించడమే జవీ=ఖీ ఉద్దేశమని తెలిపారు. అర్హత కలిగిన బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ప్రయోజనం అందేలా సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రాష్ట్రంలో వైద్య, ఆరోగ్య రంగాన్ని బలోపేతం చేయడంతో పాటు, అవసరమైన సమయంలో ప్రజలకు ఆర్థికంగా కూడా చేయూత అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని మంత్రి వివరించారు. ప్రజల ఆరోగ్యం, వారి కుటుంబాల సంక్షేమం విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా పనిచేస్తున్నామని, ధర్మవరం నియోజకవర్గ ప్రజలకు అవసరమైన ప్రతి సందర్భంలో అండగా నిలుస్తామని సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు

పేదలకు మందులు దుప్పట్లు పంపిణీ-ఫ్రూట్ మినిస్ట్రీస్

తెనాలి, సెప్టెంబర్ 25 (కదిలించే వార్త)

పెదరావూరు ఫ్రూట్ మినిస్ట్రీస్ వారి కడవరికాల సందేశం(క్రైస్తవ ఆధ్యాత్మిక మాసపత్రిక) 27వ వార్షికోత్సవం సందర్భంగా 25 శుక్రవారం పెదరావూరు (చిన్న పల్లె) డాక్టర్.బి.ఆర్. అంబేద్కర్ కమ్యూనిటీ హాల్లో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంలో అనుభవజ్ఞులైన డాక్టర్ల చేత సాధారణ మరియు కంటి పరీక్షలు చేసి ఉచితంగా మందు లు మరియు వృద్ధులు, విదవ రాళ్లకు, నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగిందని, ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్న డాక్టర్లను ఘనంగా సన్మానించ డం జరిగినది. ఇలాంటి సేవా కార్యక్రమాలు జరిగించటం మాకెంతో సంతో షంగా ఉందని కార్యక్రమ నిర్వా హకులు, ఫ్రూట్ మినిస్ట్రీస్ వ్యవ స్థాపక అధ్యక్షులు రెవ. ప్రశాంత రాజు తుమ్మల మీడియాకు తెలియ





జేశారు.ఈ కార్యక్రమం లో డాక్టర్ డి. సందీప్, డాక్టర్ ఎన్. సుజనా గ్రేస్, డాక్టర్ బి. శ్యాంప్రసాద్ మరియు ఎం. శరీన్, పి. విజయలక్ష్మి, ఝాన్సీ, నెహెమ్యా, బ్రహ్మరావు, స్టాలిన్, దేవిడ్, నరసింహారావు, అంబే ద్కర్ యూత్, పెదరావూరు, జగ్గడిగుంటపాలెం గ్రామాల ప్రజలు ఉచిత వైద్య శిబిరం సేవలు పొందారు

అకాల వర్షానికి పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

-జాయింట్ కలెక్టర్కు వినతి పత్రం అందజేసిన మాజీ పట్టణ అధ్యక్షుడు



పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 25

పులివెందుల మండలం పరిధిలో 2024 ,2025 సంవత్సరంలో కురిసిన అకాల వర్షాలకు ఈదురుగాలులకు అరటివండు దెబ్బతిన్న రైతులకు నష్టపరిహారం చెల్లించాలని పులివెందుల టిడిపి మాజీ పట్టణ అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి అన్నారు. శుక్రవారం వైయస్సార్ విస్తా లో నిర్వహించిన కార్యక్రమం కి హాజరైన జాయింట్ కలెక్టర్ నిధి మీనా కు, ఆర్డిఓ చిన్నయ్య, ఆర్టికల్చర్ అధికారులకు వినత పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన పంట చేతికొచ్చే టయానికి అకాల వర్షాలు ఈదురుగాలులతో పంట పూర్తిగా దెబ్బతినిందన్నారు. దీంతో రైతులు అప్పులలోకి కూరుకు పోయారని ఆమెకు తెలిపారు. 2024 ,25 కు సంబంధించిన నష్టపరిహారాన్ని 314 మంది రైతులకు నష్టపరిహారం రావాలన్నారు. దాదాపు మండల పరిధిలో సుమారు 233.75 ఎకరాలలో పంట నష్టం జరిగిందన్నారు. వర్షాలు పడక రైతులు అప్పులలో పూరకపోయారని వెంటనే నష్టపరిహారాన్ని అందించాలని వారిని కోరారు.

ఘనంగా ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం వర్ధంతి వేడుకలు. గోపీనాథ్ రెడ్డి



తిరుపతి కదిలించే వార్త 25 సెప్టెంబర్

తిరుపతిలో నగరంలోని ఘంటసాల వెంకటేశ్వరరావు విగ్రహం వద్ద ప్రముఖ గాయకుడు, పద్మవిభూషణ్ డాక్టర్ ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం వర్ధంతిని రాయలసీమ రంగస్థలి చైర్మన్ గుండాల గోపీనాథ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం చిత్రపటానికి పూలమాల వేసి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ బాలు గారి అభిమానులు మాట్లాడుతూ, ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం తన మధుర గానామృతంతో కోట్లాది సంగీతాభిమానుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. తెలుగు సహా అనేక భారతీయ భాషల్లో వేలాది పాటలు ఆలపించి భారతీయ సంగీత చరిత్రలో తనకంటూ ప్రత్యేక అధ్యాయాన్ని సృష్టించారని కొనియాడారు. ఆయన స్వరం తరతరాలకు స్ఫూర్తినిస్తూ, సంగీత ప్రపంచంలో ఎప్పటికీ మారుమోగుతూనే ఉంటుందని పేర్కొన్నారు. గాయకుడిగా మాత్రమే కాకుండా నటుడు, డబ్బింగ్ కళాకారుడు, సంగీతాభిమాని గా ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ రంగస్థలి కార్యదర్శి కేఎన్ రాజా, సలహాదారు కొట్టే సుబ్రహ్మణ్యం రెడ్డి, సభ్యులు టీచర్ తిరుమలయ్య, ఆర్ఎంఎస్ భాస్కర్, పొన్నాల జేజిరెడ్డి, పోలే జనార్దన్ రెడ్డి, వెంకటేశ్వర్లు, రామకృష్ణ, తొండమునాటి సుబ్రహ్మణ్యం రెడ్డి, పోకల జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి టిడిపి మాజీ మున్సిపల్ చైర్మన్ కందాటి శంకర్ రెడ్డి జయంతి



తిరుపతి రూరల్ కదిలించే వార్త 25 సెప్టెంబర్

తిరుపతిలో టిడిపి నాయకుడు గృహమునందు శంకర్ రెడ్డి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించిన తిరుపతి జిల్లా టిడిపి నాయకుడు సురేష్ రెడ్డి బిజెపి సీనియర్ నాయకులు గుండాల గోపీనాథ్, భవాని శంకర్, లోక ప్రభాకర్ నాయుడు, శ్రీధర్, తొండమునాటి సుబ్రహ్మణ్యం రెడ్డి, మల్లారపు రవిప్రసాద్ తిరుపతి నియోజవర్గంలో టిడిపి సీనియర్ నాయకులు జయంతి సందర్భంగా కార్యకర్తలు పుష్పాంజలి ఘటించారు ప్రజలు పాల్గొన్నారు

అనంత వెంకటరామిరెడ్డి ముందుగా నగర అభివృద్ధిపై సమాధానం చెప్పాలి

-గత పాలనలో జరిగిన అవినీతిపై సమాధానం చెప్పాలి.. టీడీపీ నాయకులు



అనంతపురం, కదిలించే వార్త, సెప్టెంబర్ 25 :

అనంతపురం జిల్లా వైసీపీ అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌ను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలపై టీడీపీ నాయకులు స్పందించారు. గురువారం అర్బన్ టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఎమ్మెల్యేపై ఆరోపణలు చేయడం కంటే ముందుగా గతంలో నగరంలో జరిగిన అభివృద్ధి పనులు, నగర పాలక సంస్థ వ్యవహారాలపై అనంత వెంకటరామిరెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అభివృద్ధి గురించి మాట్లాడుతున్న మీరు.. ముందుగా నగరంలో వంకర టింకరగా ఉన్న రోడ్లకు సమాధానం చెప్పండని టీడీపీ నాయకులు ప్రశ్నించారు. గత వైసీపీ పాలనలో నగరంలోని అనేక ప్రాంతాల్లో రోడ్లు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం వంటి మౌలిక వసతుల పరిస్థితిపై ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులకు ఎవరు బాధ్యత వహిస్తారో చెప్పాలని కోరారు. అంతేకాకుండా, నగరంలో అభివృద్ధి జరుగుతోందని చెప్పింది మీ పార్టీ నాయకులే.. మీ పార్టీకి చెందిన మాజీ కార్పొరేటర్ లే అని టీడీపీ నాయకులు గుర్తుచేశారు. నగర పాలక సంస్థలో తమ హయాంలో అవినీతి, అక్రమాలు జరిగాయని వైసీపీకి చెందిన కార్పొరేటర్లు గతంలో కౌన్సిల్ సమావేశాల్లోనే ప్రశ్నలు లేవనెత్తిన విషయాన్ని టీడీపీ నాయకులు ప్రస్తావించారు. మీ పార్టీ కార్పొరేటర్లు చేసిన ఆరోపణలకు ముందుగా సమాధానం చెప్పండి. కౌన్సిల్ సమావేశాల్లో లేవనెత్తిన అంశాలపై అప్పట్లో ఏం చర్యలు తీసుకున్నారు అని ప్రశ్నించారు. అనంతపురం నగర పాలక సంస్థలో గతంలో జరిగిన పనులు, వాటికి సంబంధించిన బిల్లులు, టెండర్లు, కాంట్రాక్టులు తదితర అంశాలపై పారదర్శకంగా చర్చ జరగాల్సిన అవసరం ఉందన్నారు. ఆరోపణలు ఉంటే సంబంధిత పత్రాలతో ప్రజల ముందుకు రావాలని, ఆధారాలు ఉంటే అధికారికంగా విచారణ కోరాలని టీడీపీ నాయకులు పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అనంతపురం నగరంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు వివరాలు అందిస్తున్నామని టీడీపీ నాయకులు తెలిపారు. ఇటీవల నగరంలో చెత్త సేకరణ కోసం ఈ-వాహనాల కార్యక్రమం ప్రారంభించడంతో పాటు పారిశుద్ధ్య నిర్వహణ, వ్యర్థాల తొలగింపు, ఇతర మౌలిక వసతులపై చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. అనంత వెంకటరామిరెడ్డి చేసిన వ్యాఖ్యలకు ఇదే తమ సమాధానమని నగర అభివృద్ధి, ప్రజా సమస్యలు, గత పాలనలో జరిగిన నిర్ణయాలపై ఆధారాలతో మాట్లాడేందుకు సిద్ధంగా ఉన్నామని టీడీపీ నాయకులు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో టిడిపి నగర అధ్యక్షుడు సుధాకర్ యాదవ్, నగర ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ అహ్మద్, టిడిపి నాయకులు సరిపూటి రమణ, రాజారావు, వన్నూరప్ప, సాకే లక్ష్మీనరసింహ, గోపాల్ గౌడ్, కాయగూరల శ్రీధర్, కృష్ణంరఘు, పొట్లూరి కేశవ నాయుడు, గోళ్ళ సుధాకర్ నాయుడు, చంద్రమౌళి, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వద్దు

-రామగిరి ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత

-చిన్నారులకు నులిపురుగుల నివారణ మాత్రలు అందజేత

-రైతులకు సబ్సిడీపై ఉలవలు పంపిణీ

-ప్రత్యామ్నాయ పంటల సాగులో జాగ్రత్తలు తీసుకోవాలన్న సునీత

రాప్తాడు నియోజకవర్గం, కదిలించే వార్త, సెప్టెంబర్ 25 :

ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వద్దని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అధికారులకు సూచించారు. రామగిరి మండల కేంద్రంలో ఎమ్మెల్యే సునీత పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమానికి ఆమె హాజరై ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారితో ఓపిగ్గా మాట్లాడుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారమే తమ కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రజల సమస్యల వల్ల ఎక్కడైనా అధికారులు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. వచ్చిన అర్జీలలో ప్రధానంగా రెవెన్యూ, విద్యుత్ వంటి సమస్యలు ఉన్నాయని, వీటిలో కొన్నింటిని తక్షణమే పరిష్కరించాలని, మరికొన్నింటిని నిర్దీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

-నులిపురుగు నివారణ మాత్రలు పంపిణీ

జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా రామగిరి పీ.హెచ్.సీ పరిధిలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి



ఎమ్మెల్యే సునీత హాజరయ్యారు. వైద్యాధికారులు, సిబ్బందితో కలసి చిన్న పిల్లలకు నులిపురుగుల నివారణ మాత్రలను ఆమె అందజేశారు. రామగిరి పీ.హెచ్.సీ పరిధిలో మొత్తం 2,571 మంది పిల్లలు ఉండగా, వారిలో 2,536 మందికి విజయవంతంగా మాత్రలు వంపిణీ చేశారు. గైర్హాజరైన మిగిలిన 35 మంది పిల్లలకు వచ్చే అక్టోబర్ 5న నిర్వహించే మాప్-అప్ కార్యక్రమంలో మాత్రలు వేయనున్నట్లు వైద్య సిబ్బంది తెలిపారు. ఈ మాత్రల ద్వారా పిల్లల్లో రక్తహీనత, పోషకాహార లోపం తగ్గి ఆరోగ్యకరమైన ఎదుగుదల సాధ్యమవుతుందని ఎమ్మెల్యే సునీత అన్నారు. అనంతరం మండలంలో జరిగిన అంగన్వాడీ ఉత్సవాలలో కూడా ఆమె ఉత్సాహంగా పాల్గొన్నారు. అంగన్వాడీ సిబ్బందితో మాట్లాడుతూ ప్రభుత్వం అందించే వాటిని క్రమం తప్పకుండా చిన్నారులు, గర్భిణీ మహిళలకు అందజేయాలన్నారు.

-రైతులకు 80 శాతం సబ్సిడీతో ఉలవల పంపిణీ



రామగిరి మండల కేంద్రంలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో రైతులకు 80 శాతం భారీ సబ్సిడీతో ఉలవలను ఎమ్మెల్యే సునీత పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది, స్థానిక నాయకులు పాల్గొన్నారు. ఒక్కొక్క రైతుకు 10 కేజీల చొప్పున ఈ విత్తనాలను అందజేశారు. మార్కెట్లో 10 కేజీల ఉలవల ధర 740 రూపాయలు కాగా, ప్రభుత్వం ఇచ్చే 592 రూపాయల సబ్సిడీ పోను, రైతులు కేవలం 148 రూపాయలు మాత్రమే చెల్లించి ఈ విత్తనాలను పొందవచ్చని ఎమ్మెల్యే తెలిపారు. రామగిరి మండలంలోని 11 రైతు భరోసా కేంద్రాల ద్వారా ఒక్కో కేంద్రానికి 20 క్వింటాళ్ల చొప్పున, మొత్తం 220 క్వింటాళ్ల ఉలవలను రైతులకు పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. ప్రత్యామ్నాయ పంటల సాగు విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా వ్యవసాయ అధికారులు రైతులకు ఎప్పటికప్పుడు తగిన సూచనలు, సలహాలు ఇవ్వాలని ఆదేశించారు..

'నేను మంత్రి అవుతా'.. నందిని!



-'మెడికల్ కాలేజీ తెస్తామన్నారు.. అది ఏమైంది?'

-మంత్రి సత్యకుమార్‌ను నేరుగా ప్రశ్నించిన 9వ తరగతి బాలిక వెంకటరమణమ్మ

-'ఏదైనా అడగండి.. స్వేచ్ఛగా మాట్లాడండి'

-బాలికలతో చనువుగా ముచ్చటించిన మంత్రి సత్యకుమార్

-పాఠశాల వసతులు, చేనేత, ధర్మవరం అభివృద్ధిపై బాలికల ప్రశ్నలు

-విద్యార్థినుల చొరవకు మంత్రి, అధికారుల ప్రశంసలు

ధర్మవరం, కదిలించే వార్త, సెప్టెంబరు 25:--

జాతీయ నులివురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా ధర్మవరం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమం మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్, విద్యార్థినుల మధ్య సాగిన ముఖాముఖితో ప్రత్యేకంగా నిలిచింది. "నేను మీకు ప్రసంగం చెప్పడానికి మాత్రమే రాలేదు.. మీతో మాట్లాడటానికి వచ్చాను. మీకు ఏమైనా ప్రశ్నలు ఉంటే స్వేచ్ఛగా అడగండి" అని మంత్రి చెప్పడంతో బాలికలు ఒక్కొక్కరుగా ప్రశ్నలు అడిగారు. తమ భవిష్యత్ లక్ష్యాల నుంచి మెడికల్ కాలేజీ, చేనేత కుటుంబాలు, పాఠశాల వసతులు, పరిసరాల పరిశుభ్రత వరకు వలు అంశాలను నేరుగా మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.

-నేను మంత్రి అవుతా...

"మీరు భవిష్యత్తులో ఏం కావాలనుకుంటున్నారు?" అని మంత్రి ప్రశ్నించగా.. కొందరు సాఫ్ట్‌వేర్ ఇంజినీర్, టీచర్ అవుతామని చెప్పారు. ఏడో తరగతి చదువుతున్న నందిని చేయి ఎత్తి "నేను మంత్రి అవుతాను" అని చెప్పింది.. దీంతో మంత్రి ఆమెను దగ్గరకు పిలిచి.. "మంత్రి అయ్యి ఏం చేస్తావు?" అని అడిగారు. ఇలాంటి కార్యక్రమాలు చేస్తానని నందిని చెప్పింది. "ఎందుకు మంత్రి కావాలనిపించింది? ఎవరిని చూసి ఈ ఆలోచన వచ్చింది?" అని మంత్రి ప్రశ్నించారు. సరదాగా స్పందిస్తూ.. "ధర్మవరంలో ప్రస్తుతం ఒక ఎమ్మెల్యే ఉన్నారు కదా. నేను ఎమ్మెల్యేగా, మంత్రిగా ఉన్నాను. నువ్వు మంత్రి కావాలంటే ముందుగా ఎమ్మెల్యే కావాలి" అన్నారు. "నువ్వు ఎమ్మెల్యేగా పోటీ చేసే వయసుకు వచ్చే వరకు నా ఎమ్మెల్యే గిరి, మంత్రిపదవి సేఫ్" అంటూ నవ్వించారు.

-'మెడికల్ కాలేజీ తెస్తామన్నారు.. అది ఏమైంది?'...

9వ తరగతి విద్యార్థిని వెంకటరమణమ్మ నేరుగా మంత్రి వద్దకు వచ్చి.. "సార్.. ధర్మవరం అభివృద్ధి కోసం మీరు ఎంతో కృషి చేస్తున్నారు. ధర్మవరానికి మెడికల్ కాలేజీ తీసుకొస్తానని చెప్పారు. మెడికల్ కాలేజీ తెస్తామన్నారు.. అది ఏమైంది? మేమంతా ఎదురుచూస్తున్నాం" అని ప్రశ్నించింది. వెంటనే స్పందించిన మంత్రి.. "అమ్మా.. నేను చెప్పాను కదా.. చేసేశాను కూడా!" అని అన్నారు. ధర్మవరానికి ఆయుర్వేద వైద్య కళాశాల ఇప్పటికే మంజూరైందని తెలిపారు. టెండర్ల ప్రక్రియ జరుగుతోందని, త్వరలోనే శంకుస్థాపన కార్యక్రమం నిర్వహిస్తామని చెప్పారు. వెంకటరమణమ్మ ప్రశ్నను మంత్రి అభినందించారు. "మంచి ప్రశ్న అడిగావు. నువ్వు ఏం అడుగుతావోనని కొంచెం భయపడ్డాను. కానీ ఇప్పటికే మంజూరు చేసేశాం కాబట్టి నాకు టెన్షన్ లేదు" అంటూ సరదాగా స్పందించారు.

-చేనేత కుటుంబాల కోసం ఏం చేశారు?'...

మరో విద్యార్థిని ధర్మవరంలోని చేనేత కార్మికుల గురించి ప్రశ్నించింది. "చేనేత కార్మికుల కోసం ఎంతో కృషి చేశారు. ఆరోగ్యం గురించి కూడా చాలా శ్రద్ధ తీసుకుంటున్నారు. మా కోసం ఇంత దూరం వచ్చారు. ఇన్ని వనులు చేయడానికి మీకు సమయం



ఎలా దొరుకుతుంది?" అని అడిగింది. దీనికి మంత్రి స్పందిస్తూ.. ఎన్నికల సమయంలో చేనేత కార్మికుల కోసం మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్ తీసుకొస్తానని ఇచ్చిన హామీని నెరవేర్చామని తెలిపారు. దేశంలో ఒకే మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్ మంజూరైతే అది ఆంధ్రప్రదేశ్‌కు వచ్చిందని, ఆ క్లస్టర్ ధర్మవరానికి రావడం విశేషమన్నారు.

-'మా తల్లిదండ్రుల వద్ద మొబైల్ ఉండదు.. ట్యాబ్లెట్లు కావాలి'...

విద్యార్థుల అవసరాలను అడుగుతున్న సమయంలో ఓ బాలిక.. "మా తల్లిదండ్రుల వద్ద మొబైల్ ఫోన్లు ఉండవు. చదువుకోవడానికి ట్యాబ్లెట్లు అవసరం" అని చెప్పింది. దీనిపై మంత్రి వెంటనే స్పందించారు. పాఠశాలలో ఉన్న ట్యాబ్లెట్లను నిజంగా అవసరమైన విద్యార్థులకు అందించాలని తన సిబ్బందికి సూచించారు.

-మరుగుదొడ్ల ఏర్పాటుకు హామీ...

"మా స్కూల్లో 552 మంది విద్యార్థినులం ఉన్నాం. మాకు 15 నిమిషాల బ్రేక్ ఉంటుంది. ఆ సమయంలో వాష్‌రూమ్‌కు వెళ్లాలంటే చాలా ఇబ్బందిగా ఉంటుంది. మరుగుదొడ్ల సంఖ్య పెంచాలి" అని సాహితి అనే విద్యార్థిని కోరింది. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించారు. విద్యార్థినులకు ఇబ్బంది లేకుండా మరుగుదొడ్ల సంఖ్య పెంచేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

-'స్కూల్ వెనుక చెత్త.. దుర్వాసన'...

పాఠశాల పరిసరాల పరిశుభ్రతపై మరో విద్యార్థిని ప్రశ్నించింది. స్కూల్ ప్రహరీ పక్కన ఉన్న గార్డెన్ ప్రాంతం నుంచి దుర్వాసన వస్తోందని, పాఠశాల వెనుక చెత్త పేరుకుపోయిందని తెలిపింది. దీనిపై మంత్రి వెంటనే అధికారులను అప్రమత్తం చేశారు. "రేపు ఉదయం మొదటి అవర్‌లోనే మున్సిపాలిటీ సిబ్బంది రావాలి" అని ఆదేశించారు.

-'ఏదైనా అడగండి.. స్వేచ్ఛగా మాట్లాడండి'..

మరో బాలిక.. "సార్.. మిమ్మల్ని కొన్ని ప్రశ్నలు అడగాలనుకుంటున్నాను" అని చెప్పింది. "అడుగు.. స్వేచ్ఛగా అడగొచ్చు. నా ఎమ్మెల్యే గిరి, సీటు, మంత్రిపదవి తప్ప ఏదైనా అడగొచ్చు" అంటూ మంత్రి నవ్వించారు. "అవి అడగను సార్" అని బాలిక చెప్పింది. మంత్రి చనువుగా మాట్లాడటంతో బాలికలు కూడా ఎలాంటి బెరుకు లేకుండా తమ ప్రశ్నలను ముందుకు తెచ్చారు. దీంతో కార్యక్రమం ప్రసంగానికి పరిమితం కాకుండా బాలికలతో నేరుగా సాగిన ముఖాముఖిగా మారింది.

-బాలికల చొరవకు అధికారుల ప్రశంసలు...

పదో తరగతిలోపు చదువుతున్న బాలికలు తమ వయసుకు మించిన అవగాహనతో ప్రశ్నలు అడగడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పాఠశాలలో మరుగుదొడ్లు కావాలని కోరడం, పరిసరాల్లో చెత్త, దుర్వాసన సమస్యను మంత్రి దృష్టికి తీసుకురావడం, చేనేత కుటుంబాల పరిస్థితి, ధర్మవరం అభివృద్ధిపై ప్రశ్నించడం వారి చొరవకు అద్దం పట్టింది. తమ సమస్యలను నేరుగా మంత్రికి వివరించి పరిష్కారం కోరిన బాలికల తీరు కార్యక్రమానికి హాజరైన అధికారులను ఆకట్టుకుంది. పదో తరగతిలోపు విద్యార్థినులు పాఠశాల సౌకర్యాల నుంచి ధర్మవరం అభివృద్ధి వరకు వివిధ అంశాలపై అవగాహనతో ప్రశ్నలు అడగడాన్ని చూసి అధికారులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ముఖ్యంగా నందిని భవిష్యత్తులో మంత్రి అవుతానని ధైర్యంగా చెప్పడం,



వెంకటరమణమ్మ మెడికల్ కాలేజీపై నేరుగా ప్రశ్నించడం ప్రత్యేకంగా నిలిచాయి. బాలికల ప్రశ్నలకు మంత్రి చనువుగా, ఓపికగా సమాధానాలు ఇవ్వడంతో ముఖాముఖి ఆద్యంతం ఆసక్తికరంగా, ఆహ్లాదంగా సాగింది.

-కష్టపడితేనే విజయం'...

ముఖాముఖి అనంతరం మంత్రి విద్యార్థులకు జీవితంలో ఒక లక్ష్యాన్ని పెట్టుకుని దాని కోసం కష్టపడాలని సూచించారు. పోలీస్, డాక్టర్, ఇంజినీర్, న్యాయవాది, శాస్త్రవేత్త, టీచర్.. ఏ రంగాన్ని ఎంచుకున్నా పట్టుదలతో ముందుకు వెళ్లాలని చెప్పారు. తాను కూడా ప్రభుత్వ పాఠశాలలోనే చదివానని, అప్పట్లో ఇప్పుడున్నన్ని సౌకర్యాలు తమకు లేవని తెలిపారు. అయినా కష్టపడి చదివితే ఏదైనా సాధించవచ్చన్నారు.

-పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ...

ధర్మవరంలోని ప్రతిభావంతులైన విద్యార్థులకు పోటీ పరీక్షల కోసం ఉచిత శిక్షణ, వసతి కల్పిస్తున్నామని మంత్రి తెలిపారు. 25 మందిని ఎంపిక చేసి శిక్షణ ఇస్తున్నామని, గ్రూప్ చర్చలు, పోటీ పరీక్షలకు అవసరమైన శిక్షణ కూడా అందిస్తున్నామని చెప్పారు. చేనేత, దిగువ మధ్యతరగతి, బీసీ, ఎస్సీ, ఎస్టీ కుటుంబాల్లో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న పిల్లల కలలు కలలుగానే మిగలకూడదన్నారు. ఒక్క విద్యార్థి అయినా ఐఏఎస్, ఐపీఎస్ స్థాయికి చేరుకుంటే తనకు ఎంతో సంతోషమని చెప్పారు. గ్రూప్-1, గ్రూప్-2, బ్యాంకింగ్ వంటి పోటీ పరీక్షల్లో విజయం సాధించినా సంతోషమేనన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య, కుటుంబ సంక్షేమ కమిషనర్ చక్రధర్‌బాబు, డీఎంహెచ్వో ఫైరోజ్ బేగం, డిఇఓ కిష్టప్ప, ఆర్డీవో రాంభూపాల్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపల్ సుమన, తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల కోసం ఉచిత మెగా వైద్య శిబిరం



ధర్మవరం, కదిలించే వార్త, సెప్టెంబర్ 25 :

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో, రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ సహకారంతో జర్నలిస్టుల ఆరోగ్య వరిరక్షణ కోసం 26 సెప్టెంబర్ 2026న పుట్టపర్తిలోని సాయి ఆరామం ఫంక్షన్ హాల్‌లో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించబడుతుంది. ఈ శిబిరంలో వైదేహి హాస్పిటల్, బెంగళూరు; ౫ఎ×మీ, తిరుపతి; బసవ తారకం ఇండో-అమెరికన్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్కు చెందిన వైద్య నిపుణులు పాల్గొని ప్రత్యేక వైద్య సేవలు అందించనున్నారు. ప్రధాన వైద్య పరీక్షలు: ECG, 2D Echo, X-Ray, Ultrasound Scan, Mammography‌ు పాటు వివిధ స్పెషాలిటీ మరియు సూపర్ స్పెషాలిటీ వైద్య పరీక్షలు నిర్వహించబడతాయి. ముఖ్యంగా క్యాన్సర్ స్క్రీనింగ్‌కు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. జర్నలిస్టులు ఈ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరుతున్నారు. తేదీ: 26-09-2026 వేదిక: సాయి ఆరామం ఫంక్షన్ హాల్, పుట్టపర్తి.

నూతన జడ్పీ కార్యాలయానికి మొదట వచ్చేది మేమే

-32మంది జెడ్పీటీసీలతో చైర్మన్ పీఠంపై కూర్చుంటాం

-శ్రీ సత్యసాయి జిల్లా జడ్పీ కార్యాలయ ప్రారంభంలో ఎమ్మెల్యే పరిటాల సునీత

-అనంతపురంకి ధీటుగా ఇక్కడ కార్యాలయం ఏర్పాటు చేయాలి

-తర తరాలుగా చెప్పుకునే అవకాశం మాకు కల్గిందన్న ఎమ్మెల్యే సునీత







శ్రీ సత్యసాయి జిల్లా, కదిలించే వార్త, సెప్టెంబర్ 25 :

శ్రీ సత్యసాయి జిల్లాలో నూతనంగా ఏర్పాటైన నూతన జడ్పీ కార్యాలయంలో ఛైర్మన్‌గా, జడ్పీటీసీలుగా కూర్చొనబోయేది మా పార్టీ వారేనని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లా పరిషత్‌ను విభజించి, 32 మండలాలతో శ్రీ సత్యసాయి జిల్లాలో నూతనంగా ఏర్పాటు చేసిన జిల్లా పరిషత్ కార్యాలయ ప్రారంభోత్సవం కొత్తచెరువులో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, మంత్రి సవిత, ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డితో కలిసి ఎమ్మెల్యే సునీత పాల్గొన్నారు. కార్యాలయం ప్రారంభం అనంతరం శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్రీ శ్యాం ప్రసాద్ ఐఏఎస్ జడ్పీ స్పెషల్ ఆఫీసర్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీ సత్యసాయి జిల్లాకు నూతన జడ్పీ కార్యాలయాన్ని మంజూరు చేసి, నేడు దానిని ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే సునీత అన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి సవిత, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డితో పాటు నేను ముగ్గురు మహిళలం హాజరయ్యామన్నారు. మహిళల రాకతో ఈ నూతన కార్యాలయానికి ఒక ప్రత్యేకమైన కళ వచ్చిందన్నారు. కొత్తగా ఏర్పాటు చేసిన ఈ కార్యాలయంలో అన్ని రకాల వసతులను సమకూర్చుకోవాలని.. పాత అనంతపురం జిల్లా పరిషత్ కార్యాలయానికి ఏమాత్రం తీసిపోని విధంగా ఉండాలే చూడాలని కలెక్టర్, మంత్రిని కోరారు. రాబోయే ఎన్నికలు జరిగే లోపు దీనిని ఒక అద్భుతమైన కార్యాలయంగా తీర్చిదిద్దే బాధ్యత మనందరిపై ఉందన్నారు. శ్రీ సత్యసాయి జిల్లా ఎప్పుడూ తెలుగుదేశం పార్టీకి బలమైన కంచుకోట అని.. భవిష్యత్తులో రాబోయే జడ్పీ ఎన్నికల్లో శ్రీ సత్యసాయి జిల్లా జడ్పీ చైర్మన్ పీఠాన్ని కచ్చితంగా మన పార్టీయే గెలుచుకుంటుందన్నారు. జడ్పీటీసీలు, ఎంపీటీసీలు అందరూ కలిసికట్టుగా పనిచేస్తారన్నారు. నేను గతంలో ఎమ్మెల్యేగా ఉన్న సమయంలోనే ఇక్కడికి జడ్పీ వచ్చిందని.. మన పిల్లలు, మనవళ్లు, మునిమనవళ్లు కూడా గర్వంగా చెప్పుకునేలా ఉంటుందన్నారు. ఈ నూతన కార్యాలయంలో మహిళా ప్రజాప్రతినిధులమైన మా ముగ్గురి సమక్షంలో కార్యక్రమం జరిగింది కాబట్టి, నూతన సీఈఓ ఇక్కడ పెట్టే మొదటి సంతకాన్ని మహిళల సంక్షేమానికి లేదా మహిళలకు సంబంధించిన ఫైల్‌పైనే పెట్టాలని ఎమ్మెల్యే సునీత కోరారు.

యువ క్రికెటర్లను గుర్తించి ప్రోత్సహించడమే లక్ష్యం


-పుట్టపర్తిలో భారీగా హాజరైన యువ క్రికెటర్లు

-అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకోండిలి

-మచ్చా రామలింగారెడ్డి -చైర్మన్, క్రికెట్ అభివృద్ధి కమిటీ, RDT

పుట్టపర్తి, సత్యసాయి జిల్లా, కదిలించే వార్త, సెప్టెంబర్ 25

శ్రీ సత్య సాయి జిల్లాలో ప్రతిభ ఉన్న యువ క్రికెటర్లు ఎందరో ఉన్నారని జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రతిభ ఉన్న యువ క్రికెటర్లను గుర్తించి ప్రోత్సహించి వారిని రాష్ట్రస్థాయి జాతీయస్థాయి క్రికెటర్లను తయారు చేయాలన్న లక్ష్యంతోనే ఆర్డిటి సంస్థ ఆధ్వర్యంలో రూరల్ క్రికెట్ టాలెంట్ హంట్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతున్నదని ప్రతిభ ఉన్న యువ క్రికెటర్లందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని ఉపయోగించుకోవాలని మచ్చా రామలింగారెడ్డి చైర్మన్ ఆర్డిటి క్రికెట్ డెవలప్మెంట్ కమిటీ పిలుపునిచ్చారు గ్రామీణ ప్రాంతాల్లోని ఉద్భవిస్తున్న క్రికెట్ ప్రతిభను గుర్తించి, వారిని తీర్చిదిద్ది, వారికి అండగా నిలిచేందుకు 'రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్' (RDT) చేపట్టిన 'రూరల్ క్రికెట్ టాలెంట్ హంట్' కార్యక్రమం, అందుబాటులో ఉన్న వనరులను వినియోగించుకోవడం మరియు క్రమం తప్పకుండా క్రికెట్ సాధన చేయడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబుతోందని =ణు క్రికెట్ అభివృద్ధి కమిటీ చైర్మన్ మచ్చ రామలింగ రెడ్డి తెలిపారు. శ్రీ సత్య సాయి జిల్లా కేంద్రం పుట్టపర్తి పట్టణంలోని రామ్ లక్ష్మణ్ క్రీడా మైదానం నందు ఆర్డిటి రూరల్ క్రికెట్ టాలెంట్ హంట్ కార్యక్రమం జరిగిందిఈ ఎంపిక కార్యక్రమంలో ూూజ కృష్ణయ్య, సెలెక్టర్లు డి. ప్రదీప్, ఎస్.జె. షకీర్, ఎన్. ప్రవీణ్ కుమార్ రెడ్డి, RDT కోఆర్డినేటర్ ప్రవీణ్ మరియ కోచ్ రాజశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా, మొత్తం 140 మంది అభ్యర్థులు ఎంపిక ప్రక్రియకు హాజరయ్యారని మచ్చ రామలింగ రెడ్డి తెలిపారు. అనంతపురంలో శిక్షణా శిబిరాలు మరియు మ్యాచ్‌లను నిర్వహించడం ద్వారా గ్రామీణ ప్రతిభను గుర్తించి వారి నైపుణ్యాలను మెరుగుపరచడానికి =ణు కట్టుబడి ఉందని, క్రీడాకారులు ఈ అవకాశాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని ముఖ్య అతిథి సూచించారు. పుట్టపర్తి ప్రాంతంలో సహజసిద్ధమైన క్రీడా ప్రతిభ పుష్కలంగా ఉందని, అథ్లెటిక్స్ ద్వారా చాలా మంది ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారని అలాగే అనంతపురంలో క్రీడల అభివృద్ధికి =ణు సమర్థవంతంగా కృషి చేస్తోందని ఆయన అన్నారు.



క్రీడల వల్ల తనకు వ్యక్తిగత ఆసక్తి ఉందని మోంచో ఫెర్రర్ పేర్కొంటూ, అనంతపురం మరియు సత్యసాయి జిల్లాల్లో జరుగుతున్న అద్భుతమైన కృషిని ప్రశంసించారు; గ్రామీణ ప్రాంతాల్లోని దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఈ 'టాలెంట్ హంట్' ఎంతో ప్రయోజనకరమైన కార్యక్రమమని ఆయన అభిప్రాయపడ్డారు. శుభాకాంక్షలు.

పులివెందుల పురపాలక సంఘం, పులివెందుల

ఆర్. ఓ. సి. నెం. 1479/2026/G1

తేదీ: 25.09.2026.

ముసాయిదా పోలింగ్ స్టేషన్స్ జాబితాపై ప్రకటన

పులివెందుల పుర ప్రజలకు తెలియజేయడము ఏమనగా, మున్సిపల్ సాధారణ ఎన్నికలు 2026 పురస్కరించుకొని రాష్ట్ర ఎన్నికల సంఘం వారి నోటిఫికేషన్ నెం. Circular No. 525/SEC-F2/2026, తేదీ: 21. 09. 2026 మేరకు పులివెందుల పురపాలక సంఘం నందలి 40 వార్డులకు సంబంధించి వార్డుల వారిగా ముసాయిదా పోలింగ్ స్టేషన్స్ జాబితాను తేదీ: 25.09.2026 (శుక్రవారం) నాడు పురపాలక సంఘం కార్యాలయం, పులివెందుల, రెవెన్యూ డివిజన్ కార్యాలయం, పులివెందుల, తహసీల్దారు వారి కార్యాలయం, పులివెందుల మెయిన్ పోస్ట్ ఆఫీస్, పులివెందుల, సబ్ రిజిస్టర్ వారి కార్యాలయం, పులివెందుల, మరియు పులివెందుల పురపాలక సంఘ పరిధి లోని అన్ని స్వర్ణ వార్డు సచివాలయాల యందు తేదీ: 25.09.2026 ప్రజల సౌకర్యార్థం ప్రచురించినాము మరియు ప్రచురించిన ముసాయిదా పోలింగ్ స్టేషన్స్ జాబితా పై ఎటువంటి అభ్యంతరములు ఉన్నచో తేదీ: 26.09.2026 సాయంత్రం 5.00 గంటల లోపు కమిషనర్, పులివెందుల పురపాలక సంఘం వారికి వ్రాతపూర్వకంగా సమర్పించవలసిందిగా కోరడమైనది.

సం/- కమిషనర్, పులివెందుల పురపాలక సంఘము, పులివెందుల



డిసెంబరు 10 నుంచి 'సంజీవని' ట్రయల్ రన్









-జనవరి 1 నుంచి రాష్ట్రవ్యాప్తంగా పూర్తిస్థాయి అమలు

-ప్రతి వ్యక్తికీ ప్రత్యేక ఆరోగ్య ప్రొఫైల్

-ఇంటి వద్దకే 41 రకాల పరీక్షలు ఉచితం.. 48 గంటల్లో రిపోర్టులు

-ఆరోగ్య పరీక్షల నుంచి చికిత్స వరకు అనుసంధానం..

'సంజీవని'తో సమగ్ర వైద్య సేవలు

-ధర్మవరం నుంచి 71 ఆరోగ్య రథాలు ప్రారంభించిన మంత్రి సత్యకుమార్ యాదవ్

-ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా 'సంజీవని'.. ధర్మవరం నుంచి 71 ఆరోగ్య రథాలు ప్రారంభం

ధర్మవరం, కదిలించే వార్త, సెప్టెంబరు 25:--

ప్రతి వ్యక్తి ఆరోగ్య వివరాలను నమోదు చేసి, వరీక్షల నుంచి చికిత్స వరకు అవసరమైన వైద్య సేవలను అనుసంధానం చేసే సంజీవని కార్యక్రమానికి డిసెంబరు 10 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ట్రయల్ రన్ నిర్వహించి, జనవరి 1 నుంచి పూర్తిస్థాయిలో అమలు చేస్తామని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖ మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ప్రజల వద్దకే వైద్య సేవలను తీసుకెళ్లే లక్ష్యంతో ఆరోగ్య రథాలను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. శుక్రవారం ధర్మవరం నుంచి అనంతపురం -- శ్రీ సత్యసాయి జిల్లాలకు చెందిన 71 ఆరోగ్య రథాలను మంత్రి ప్రారంభించారు.

-41 రకాల పరీక్షలు ఉచితం..

ఆరోగ్య రథాల్లో 41 రకాల వైద్య పరీక్షలను ఉచితంగా నిర్వహిస్తామని మంత్రి తెలిపారు. సాధారణంగా రూ.3 వేల నుంచి రూ.5 వేల వరకు ఖర్చయ్యే పరీక్షలను కూడా ఉచితంగా అందిస్తామన్నారు. డయాబెటిస్, రక్త పరీక్షలు, కిడ్నీ, కాలేయం తదితర పరీక్షలు ఇందులో ఉంటాయని వివరించారు. పరీక్షలు పూర్తయిన 48 గంటల్లోపు రిపోర్టులను ఫోన్ వాట్సాప్‌కు పంపుతామని తెలిపారు. ఆరోగ్య సమస్య గుర్తిస్తే రిపోర్టు ఇచ్చి వదిలేయకుండా, అవసరమైన వైద్య సేవలు అందేలా తదుపరి చర్యలు తీసుకుంటామని చెప్పారు.

-గత వైద్య చరిత్ర డిజిటల్‌గా...

వ్యక్తిగత వైద్య వివరాలను డిజిటల్‌గా నమోదు చేసే విధానాన్ని అందుబాటులోకి తెస్తున్నామని మంత్రి తెలిపారు. గత పరీక్షల ఫలితాలు, రక్తపోటు, రక్తంలో చక్కెర, రక్త గ్రూపు, తీసుకున్న చికిత్స, వాడుతున్న మందులు వంటి వివరాలు నమోదు అవుతాయని చెప్పారు. దీంతో పాత నివేదికలన్నీ ప్రతిసారీ వెంట తీసుకెళ్లాల్సిన అవసరం ఉండదన్నారు. గత వైద్య చరిత్రను పరిశీలించి వైద్యులు తదుపరి చికిత్సను కొనసాగించవచ్చని తెలిపారు.

-'సంజీవని'లో ఆరోగ్య వివరాలన్నీ...

వ్యక్తి ఆరోగ్యానికి సంబంధించిన వివరాలను ఒకే చోట నమోదు చేసేందుకు 'సంజీవని' డిజిటల్ వేదికను రూపొందిస్తున్నామని మంత్రి సత్యకుమార్ తెలిపారు. పరీక్షల ఫలితాలు, వైద్యుడి సలహా, అపాయింట్‌మెంట్, మందుల వినియోగం, తదుపరి పరీక్షలు వంటి వివరాలను ఇందులో నమోదు చేస్తామన్నారు. ప్రతి వ్యక్తికి ఒక బయోడేటా ఉన్నట్టే.. ఇక ఆరోగ్య ప్రొఫైల్ కూడా ఉంటుంది అని మంత్రి అన్నారు. ఆరోగ్య సమస్యలు, గత చికిత్స, ప్రస్తుతం వాడుతున్న మందులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తదుపరి వైద్య సేవల వివరాలు ఇందులో అందుబాటులో ఉంటాయని చెప్పారు.

-2 వేలకుపైగా ఆసుపత్రుల్లో సమన్వయకర్తలు....

రాష్ట్రవ్యాప్తంగా 2,000కుపైగా ఆసుపత్రుల్లో సమన్వయకర్తలను ఏర్పాటు చేశామని మంత్రి తెలిపారు. పరీక్షల ఫలితాలను పరిశీలించిన తర్వాత ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, సమన్వయకర్తలు సంబంధిత వ్యక్తులను సంప్రదిస్తారని చెప్పారు. బీపీ, డయాబెటిస్ వంటి సమస్యలు ఉంటే ఏ ఆసుపత్రికి వెళ్లాలి, ఏ వైద్యుడిని కలవాలి, అపాయింట్‌మెంట్ ఎలా పొందాలి అనే వివరాలను అందిస్తారని తెలిపారు. చికిత్స తర్వాత మందులు సక్రమంగా వాడుతున్నారా, ఆరోగ్య పరిస్థితి ఎలా ఉందనే విషయాలను కూడా తెలుసుకుంటారని చెప్పారు.

-రాష్ట్రంలో 933 ఆరోగ్య రథాలు...

రాష్ట్రవ్యాప్తంగా 933 ఆరోగ్య రథాలను ఏర్పాటు చేస్తున్నామని మంత్రి తెలిపారు. అనంతపురం--శ్రీ సత్యసాయి జిల్లాలకు చెందిన 71 రథాలను ధర్మవరం నుంచి ప్రారంభించామని చెప్పారు. ఇవి గ్రామాలకు వెళ్లి పరీక్షలు నిర్వహిస్తాయని, ప్రజల ఆరోగ్య వివరాలను నమోదు చేస్తాయని తెలిపారు. గతంలో 104 వాహనాలు, చంద్రన్న సంచార చికిత్స, ఫ్యామిలీ డాక్టర్ వంటి కార్యక్రమాలు అమలయ్యాయని మంత్రి గుర్తుచేశారు. ఇప్పుడు ఆరోగ్య వరీక్షలు, ఫలితాలు, తదుపరి వైద్యం, చికిత్స అనంతర పర్యవేక్షణను అనుసంధానం చేస్తున్నామని చెప్పారు.

- ప్రారంభించి.. ధర్మవరం వరకు...

ముఖ్యమంత్రి చంద్రబాబు నియోజకవర్గమైన కుప్పంలో సంజీవని కార్యక్రమాన్ని ప్రారంభించామని మంత్రి తెలిపారు. అనంతరం చిత్తూరు, కర్నూలు జిల్లాల్లోని ఆసుపత్రులు, పీహెచ్‌సీల్లో అమలు చేశామని చెప్పారు. గిద్దలూరు, గన్నవరం ప్రాంతాల్లోనూ నిర్వహించామని, ఇప్పుడు ధర్మవరం నుంచి కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తున్నామని వివరించారు. డిసెంబరు 10 నుంచి రాష్ట్రవ్యాప్తంగా సంజీవని ట్రయల్ రన్ నిర్వహించి, జనవరి 1 నుంచి ఆరోగ్య రథాలను సంజీవనితో అనుసంధానం చేసి పూర్తిస్థాయిలో అమలు చేస్తామని మంత్రి సత్యకుమార్ తెలిపారు. ప్రభుత్వ పర్యవేక్షణలో భవ్య హెల్త్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ పవన్ 108 సేవలతో పాటు, 104 వైద్య సేవలను సమర్థంగా నిర్వహిస్తున్నారని చెప్పారు..

-అనారోగ్యంతో కుటుంబాలు నష్టపోకూడదు...

వ్యాధి ముదిరిన తర్వాత చికిత్స చేయడం కంటే ముందుగానే గుర్తించి అవసరమైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు. అనారోగ్యం కారణంగా కుటుంబాలు ఆర్థికంగా దెబ్బతినకుండా, పేదలకు అవసరమైన వైద్య సేవలు సులభంగా అందేలా ఈ వ్యవస్థను రూపొందిస్తున్నామని చెప్పారు. రామాయణంలో ప్రాణాలను కాపాడిన 'సంజీవని' ఔషధం పేరుతో ఈ కార్యక్రమానికి ఆ పేరు పెట్టామని మంత్రి వివరించారు. పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ జయంతి రోజున కార్యక్రమాన్ని ప్రారంభించడం ప్రత్యేకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య, కుటుంబ సంక్షేమ కమిషనర్ చక్రధర్‌బాబు, జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, అనంతపురం జిల్లా డిఎంహెచ్వో వెంకటేశ్వర్లు, సత్యసాయి జిల్లా డిఎంహెచ్వో ఫైరోజ్ బేగం, రాష్ట్ర వైద్య ఆరోగ్య అధికారులు విజయలక్ష్మి ఎస్పిఎం, ప్రకాష్ రావు సీఏఓ, ధర్మవరం ఆర్డిఓ రాంభూపాల్ రెడ్డి, డిప్యూటీ డిఎంహెచ్ఓలు భాగ్యలక్ష్మి, మంజువాణి, డిసిహెచ్ఎస్ శ్రీకాంతి, ఎన్టీఆర్ వైద్యసేవ డిసి శ్రీదేవి, 104 ఆరోగ్య రథం ఆర్.ఎం, డి.ఎం, సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు స్థానిక ఎన్డీఏ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లావ్యాప్తంగా విజయవంతంగా ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ



అనంతపురం, వైద్యం, కదిలించే వార్త, సెప్టెంబర్ 25 :

జిల్లాలో జాతీయ డి వార్మింగ్ డే సందర్భంగా శుక్రవారం 93 శాతం మంది 19 ఏళ్ల లోపు పిల్లలకు , కిషోర బాల బాలికలకు నట్టల నివారణ మాత్రలు ఆల్బెండజోల్ పంపిణీ చేసినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో జిల్లా కలెక్టర్, ఆరోగ్యశాఖ అధికారులు సందర్శించి మాత్రలు వంపిణీ చేసినట్లు చెప్పారు. మాత్రలు వాడని మిగిలిన వారికి వచ్చేనెల ఐదున మాప్ అప్ రౌండ్ లో ఇవ్వనున్నట్లు చెప్పారు. అనంతపురం నగరంలో శ్రీ సత్యసాయి జూనియర్ లో జిల్లా మలేరియా అధికారి డాక్టర్ మనోజ్ కుమార్ , ఆర్ బి ఎస్.కెఅధికారి డాక్టర్ విష్ణుమూర్తి పాల్గొని కార్యక్రమం నిర్వహించారు

హెచ్.ఐ.వి. అవగాహన కోసం మారథాన్





అనంతపురం, వైద్యం, కదిలించే వార్త, సెప్టెంబర్ 25 :

హెచ్.ఐ.వి./ఏయిడ్స్ అవగాహన కోసం శుక్రవారం మారథాన్ రెడ్ రన్ (5 కి.మీ) పరుగు పందెం నిర్వహించారు.. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ విభాగం సంయుక్తంగా నిర్వహించిన ఈ మారథాన్ రెడ్ రన్ లో 70 మంది యువతీ యువకులు పాల్గొన్నారు. ఆర్ట్స్ కళాశాల వద్ద ప్రారంభమైన ఈ కార్యక్రమాన్ని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కె. వెంకటేశ్వర్లు, ఐఎస్ చంద్రశేఖర్ వచ్చ జెండా ఊపి ప్రారంభించారు. విజేతలుగా నిలిచిన మణిదీప్, అబినాష్, రాధా, రాజ్యలక్ష్మి తదితరులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి మాట్లాడుతూ హెచ్.ఐ.వి. పట్ల అందరూ, ముఖ్యంగా యువత సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, అవగాహన తోనే హెచ్.ఐ.వి. ని అరికట్టగలమని తెలిపారు జిల్లా లెప్రసి, ఎయిడ్స్ మరియు క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ జయలక్ష్మి మాట్లాడుతూ ఏపీ సాక్స్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా రెండు నెలల పాటు అనేక రకాల అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా, స్కూళ్లు, జూనియర్, డిగ్రీ కళాశాలలో అవగాహనా కార్యక్రమాలతో పాటుగా 17-25 సంవత్సరాల వయస్సు గల విద్యార్థులకు ఈ మారథాన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం జిల్లా స్పోర్ట్స్ డెవలప్మెంట్ అధికారి మంజుల జిల్లా ==జ నోడల్ అధికారి డా. గిరిధర్, ఫిజికల్ డైరెక్టర్ శ్రీరాములు, ఎయిడ్స్ నియంత్రణ క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ వెంకటరత్నం, వర్యవేక్షకులు జీ వి రమణ, సివిఓ రమణ, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా జరిగిన నాగుల పెద్దమ్మ అమ్మవారీఒడి బియ్యం కార్యక్రమం

-సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో 54 శుక్రవారాలు జరగతున్న ఒడిబియ్యం కార్యక్రమం చెరుకట్ట మీద గల నాగుల పెద్దమ్మఅమ్మ వారికి 28వారం ఘనంగా జరిగింది.





అనంతపురం, కదిలించే వార్త, సెప్టెంబర్ 25 :

పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని లలితా సహస్రనామ పారాయణం నిమ్మకాయ , దీపాలతో పూజ ఖడ్గమాల , మణిదీప వర్ణన, కనకదార శోత్రంమొదలగు పూజలు నిర్వహించారు. అనంతరం భాద్రపద మాసం రెండవ శుక్రవారం పురస్కరించుకొని శ్రీ నాగుల పెద్దమ్మ అమ్మవారికి మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ఓడి బియ్యం పెట్టీనారు. 54 వారాలకు ఆర్థిక సహాయాన్ని శ్రీమతి రుక్మిణి సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయ సాయికుమార్ మాతృమూర్తి ఆర్థిక సాయం అందిస్తున్నారు .ఆలయ నిర్వాకులు,కార్యక్రమాన్ని శ్రీనివాసులు శాస్తోతంగాని ర్వహించినారనీ సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయ సాయికుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సేవకర్త రుక్మిణి శ్వేత ,శ్యామల ,భువన ప్రసన్న,పల్లవి, లక్ష్మిసాయి ట్రస్ట్ బృందం రాఘవేంద్ర,నరేష్, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (DE)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sal Nagar. Anantapur. ANANTAPUR (DE).(A.P) Editior Neeruganti Shashikala Cell: 6303427710

యువత భవితకు భరోసా -- నైపుణ్యాలతోనే యువతకు ఉజ్వల భవిష్యత్తు





అనంతపురం రూరల్, విద్య, కదిలించే వార్త, సెప్టెంబర్ 25 :

అనంతపురంలోని పీవీకేకే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మరియు శ్రీ బాలాజీ కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో నేడు యువతలో నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలు, ఉన్నత విద్య, కెరీర్ ప్రణాళిక మరియు భవిష్యత్ లక్ష్యాలపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ''యువత భవితకు భరోసా'' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీ శ్రీ లక్ష్మీనారాయణ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రతి విద్యార్థిలోనూ ప్రత్యేకమైన ప్రతిభ ఉంటుందని, దానిని గుర్తించి సరైన దిశలో కృషి చేస్తే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని తెలిపారు. కేవలం విద్యార్హతలకే పరిమితం కాకుండా సాంకేతిక పరిజ్ఞానం, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, వృత్తిపరమైన నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని సూచించారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వేగంగా మారుతున్నాయని, అందుకు అనుగుణంగా యువత నిరంతరం కొత్త విషయాలను నేర్చుకుంటూ తమ నైపుణ్యాలను మెరుగుపరచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం యువత కోసం అందిస్తున్న నైపుణ్యాభివృద్ధి, ఉపాధి, స్వయం ఉపాధి వథకాలు మరియు అవకాశాలపై అవగాహన పెంచుకొని వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ''నేటి యువతే రేపటి దేశ భవిష్యత్తు. యువతకు సరైన విద్య, నైపుణ్యాలు, అవకాశాలు, మార్గదర్శకత్వం అందిస్తే వారు తమ జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగడమే కాకుండా దేశ అభివృద్ధిలోనూ కీలక పాత్ర పోషిస్తారు'' అని పేర్కొన్నారు. విద్యార్థులు స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకొని ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, పట్టుదలతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఉన్నత విద్య, కెరీర్ అవకాశాలు, ఉద్యోగ రంగంలో వస్తున్న మార్పులు, నైపుణ్యాభివృద్ధి, స్వయం ఉపాధి అవకాశాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. భవిష్యత్తులో వచ్చే అవకాశాలను అందిపుచ్చుకోవాలంటే విద్యార్థి దశ నుంచే సరైన ప్రణాళికతో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ డా. వల్లె కిషోర్, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా. బండి రమేష్ బాబు, యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి, శ్రీ బాలాజీ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డా. సుబ్బారావు, బాలాజీ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపాల్ డా. ప్రదీప్, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. పీవీకేకే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మరియు శ్రీ బాలాజీ కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో నిర్వహించిన ఈ కార్యక్రమం యువతకు భవిష్యత్ అవకాశాలపై అవగాహన కల్పిస్తూ, వారిలో ఆత్మవిశ్వాసం, లక్ష్యసాధన పట్ల ఆసక్తిని పెంపొందించేలా విజయవంతంగా ముగిసింది.



శ్రీ సత్యసాయి జిల్లా ప్రజా పరిషత్ తాత్కాలిక కార్యాలయ భవన ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహణ

-సత్యసాయి జిల్లా పరిపాలనలో నూతన అధ్యాయం

-సత్యసాయి జిల్లా ప్రగతి పథంలో మరో కీలక మైలురాయి

-గ్రామీణాభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారానికి తాత్కాలిక భవనం కేంద్ర బిందువుగా నిలుస్తుంది

-కొత్తచెరువులో జిల్లా ప్రజా పరిషత్ తాత్కాలిక కార్యాలయ భవనాన్ని వైభవంగా ప్రారంభించిన రాష్ట్ర మంత్రి ఎస్. సవిత, జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్, ఎమ్మెల్యే పల్లె సింధూరా రెడ్డి











కొత్తచెరువు, కదిలించే వార్త,సెప్టెంబర్,25:

శ్రీ సత్యసాయి జిల్లా వ్యాప్తంగా స్థానిక సంస్థల పరిపాలనను మరింత వేగవంతం చేస్తూ, గ్రామీణ ప్రాంత ప్రజలకు సుపరిపాలన ఫలాలను నేరుగా చేరువ చేసే లక్ష్యంతో కొత్తచెరువులో తాత్కాలిక జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయ భవనాన్ని శుక్రవారం అత్యంత వైభవంగా ప్రారంభించారు. ఈ వేడుకకు రాష్ట్ర బి.సి., ఆర్థికంగా వెనుకబడిన తరగతుల సంక్షేమం మరియు చేనేత, జౌళి శాఖామంత్రి ఎస్. సవిత ముఖ్య అతిథిగా హాజరై, జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్,రాష్ట్రపు శాసనసభ్యురాలు పరిటాల సునీత,పుట్టపర్తి శాసనసభ్యురాలు పల్లె సింధూరా రెడ్డి కలిసి వేద మంత్రోచ్ఛారణల నడుమ రిబ్బన్ కట్ చేసి శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి తాత్కాలిక భవనాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి పుట్టపర్తి శాసనసభ్యురాలు గౌరవనీయులు పల్లె సింధూరా రెడ్డి గారు సభాధ్యక్షత వహించారు రాష్ట్ర మంత్రి ఎస్. సవిత గారు మాట్లాడుతూ ... ''జిల్లా ప్రజా పరిషత్ అనేది గ్రామీణాభివృద్ధికి వెన్నుముక వంటిది. పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేస్తూ గ్రామీణ ప్రాంతాల్లో రవాణా, తాగునీరు, పారిశుధ్యం మరియు ఉపాధి హామీ పనుల పర్యవేక్షణను మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి ఈ తాత్కాలిక కార్యాలయం దోహదపడుతుంది'' అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ... ''కొత్త జిల్లా ఏర్పాటు అనంతరం ప్రజాప్రతినిధులు, అధికారులకు అనువైన వాతావరణంలో సేవలందించేందుకు కొత్తచెరువులో సమగ్ర వసతులతో తాత్కాలిక జిల్లా ప్రజా పరిషత్ భవనాన్ని అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయం. గ్రామీణాభివృద్ధి, మౌలిక సదుపాయాల విస్తరణ, తాగునీటి సరఫరా మరియు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ వథకాలను క్షేత్రస్థాయికి తీసుకెళ్లడంలో జిల్లా ప్రజా పరిషత్ పాత్ర కీలకం. నూతన కార్యాలయం కేంద్రంగా జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు పరస్పర సమన్వయంతో పనిచేసి ప్రజల సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలి'' అని స్పష్టం చేశారు. పుట్టపర్తి శాసనసభ్యురాలు పల్లె సింధూరా రెడ్డి గారు మాట్లాడుతూ... ''కొత్తచెరువులో జిల్లా ప్రజా పరిషత్ భవనం అందుబాటులోకి రావడం ఈ నియోజకవర్గంతో పాటు జిల్లా నలుమూలల ప్రజలకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుంది. గ్రామీణ సేవలను బలోపేతం చేయడమే కూటమి ప్రభుత్వ ధ్యేయం'' అని అన్నారు. ప్రారంభోత్సవం అనంతరం మంత్రి, జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు మరియు అధికారులు తాత్కాలిక భవనంలోని వివిధ శాఖల చాంబర్లు, కాన్ఫరెన్స్ హాల్, ప్రజాప్రతినిధుల సమావేశ మందిరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. భవన నిర్వహణ, ప్రజా ఫిర్యాదుల స్వీకరణ వ్యవస్థలను మెరుగ్గా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అనంతరం పర్యావరణ పరిరక్షణలో భాగంగా భవన ప్రాంగణంలో మంత్రి,కలెక్టర్, ప్రజాప్రతినిధులు మరియు అధికారులు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో రాప్తాడు శాసనసభ్యురాలు పరిటాల సునీత గారు,మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి,జిల్లా ప్రజా పరిషత్ ప్రధాన కార్యనిర్వహణాధికారి పి. విజయలక్ష్మి, పుట్టపర్తి ఆర్డీఓ సువర్ణ,జిల్లా అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పంచాయతీరాజ్ సిబ్బంది మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

టీడీపీ నాయకులకు, కార్యకర్తలకు అండగా ఉంటా..ఎమ్మెల్యే అమిలినేని





-పార్టీ పుట్టిన నాటి నుంచి పార్టీ కోసం పనిచేసిన అందరి మధ్య ఉండటం నాఅదృష్టం

- వైసీపీ కోవర్టులు మన మధ్య ఉండి చిచ్చు పెట్టేందుకు చూస్తున్నారు వారితో జాగ్రత్తగా ఉండండి..

-పెట్టుబడులు తెచ్చి పరిశ్రమలు చంద్రబాబు నాయుడు తెస్తుంటే దేశం మొత్తం చూస్తోంది

-ఎన్నికల్లో నిలబడే ప్రతి ఒక్కరి గెలుపు వెనుక మేము నిలబడతాం

-మన ప్రాంతం వెనుకబడిన..తెలుగుదేశం పార్టీకి కంచు కోటగా నిలిపారు..

-మన తెలుగుదేశం పార్టీని ప్రతి గ్రామంలో ఎగురవేసేలా పనిచేద్దాం

-రాబోయే మూడేళ్లలో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా..

-ఎమ్మెల్యే అమిలినేని కళ్యాణదుర్గాన్ని మోడరన్ నియోజకవర్గంగా మారుస్తారు.. జిల్లా ఎన్నికల ఇంచార్జ్ ఏరాసు ప్రతాప్ రెడ్డి

-వైసీపీ పార్టీకి డిపాజిట్ రాకుండా గెలవాలి..

-ఎలాంటి విజన్ లేకుండా జగన్ వైసీపీ పార్టీ పెట్టారు

-సైకో మనస్తత్వం ఉన్న వ్యక్తి జగన్

-ఐదేళ్లు ఒక్క రహదారి కూడా నిర్మించాలేకుండా పాలించారు

-అభివృద్ధి సంక్షేమం టీడీపీతోనే సాధ్యం.. టీడీపీ జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు

-నియోజకవర్గంలోని అన్ని పంచాయతీలు, ఎంపీటీసీ, ఎంపీపీ, జడ్పీటీసీ, కౌన్సిలర్, చైర్మన్ అన్ని గెలవాలి

-వైసీపీకి గుడ్ బై చెప్పి టీడీపీ తీర్థం పుచ్చుకున్న 8కుటుంబాలు

కళ్యాణదుర్గం, కదిలించే వార్త, సెప్టెంబర్ 25 :

తెలుగుదేశం పార్టీ పుట్టిన నాటి నుంచి పార్టీ కోసం అహర్నిశలు పనిచేస్తున్న నాయకులు, కార్యకర్తలకు అభివృద్ధి చేయగలను అని నన్ను నమ్మి గెలిపించిన ప్రతి ఒక్కరికి ఋణపడి ఉండటమే కాకుండా ఎల్లవేళలా అండగా ఉంటానని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు..నేడు కళ్యాణదుర్గం నియోజకవర్గం కూటమి విస్తృత స్థాయి సమావేశాన్ని ప్రజావేదిక నందు నిర్వహించగా ముఖ్యఅతిథులుగా జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల ఇంచార్జ్, మాజీ మంత్రి ఏరాసు ప్రతాప్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు, కళ్యాణదుర్గం నియోజవర్గం పార్టీ పరిశీలకుడు, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ పాల్గొనగా టీడీపీ సీనియర్ నాయకులు, రాష్ట్ర డైరెక్టర్లు, పార్టీ నాయకుల సమక్షంలో ఘనంగా జరిగింది..ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని మాట్లాడుతూ నా ఎన్నికల్లో ఎలాగైతే ప్రతి వార్డు, ప్రతి బూతు నుంచి నాకు మెజార్టీ ఇచ్చారో అదేవిదంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో దానికి రెండింతలు మెజార్టీ వచ్చేలా ప్రతి ఒక్కరు పనిచేయాలని, మన మధ్య వైసీపీ కోవర్టులు చేరి గ్రూప్ లకు తెరలెపుతేన్నారని మన నాయకులు, కార్యకర్తలు జాగ్రత్తగా ఉండాలని, పార్టీ కోసం శ్రమించిన ప్రతి ఒక్కరికి అండగా ఉండి, వారికి ఏ సమయంలోనైనా స్పందిస్తానని తెలిపారు..ఎన్నికల్లో పోటీ చేసే వ్యక్తిని మన అధిష్టానం ఎవర్ని నిర్ణయించిన జనసేన, బీజేపీ, టీడీపీ ఏదైనా మనమందరం కలసి కట్టుగా పనిచేసి విజయం సాధించాలని, మన జిల్లా ఇంచార్జ్ ఏరాసు ప్రతాప్ రెడ్డి చెప్పిన విధంగా వచ్చే మూడేళ్లలో కళ్యాణదుర్గం నియోజకవర్గాని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని, మన వెనుకబడిన ప్రాంతంలో పార్టీకి కంచుకోటల నిలిపారని అలాంటి నాయకులు, కార్యకర్తల మధ్య నేను ఉండటం నా అదృష్టంగా బావిస్తున్నన్నారు.ప్రతి గ్రామంలోనూ స్థానిక సంస్థల ఎన్నికల్లో జెండా ఎగురవేయాలని అందుకు ప్రతి గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉండి ఎవరు నిలబడిన మంచి మెజార్టీతో గెలిపించాలని కోరారు.. అనంతరం ఏరాసు ప్రతాప్ రెడ్డి ని, పూల నాగరాజు ని ఘనంగా సన్మానించారు.



విభిన్న ప్రతిభావంతులకు అండగా కూటమి ప్రభుత్వం

-అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు.. టిడిపి జిల్లా అధ్యక్షుడు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు

అనంతపురం, కదిలించే వార్త, సెప్టెంబర్ 25 :

సమాజంలో ప్రతి ఒక్కరూ ఆత్మగౌరవంతో, స్వతంత్రంగా జీవించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని టిడిపి జిల్లా అధ్యక్షులు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు పేర్కొన్నారు. విభిన్న ప్రతిభావంతులకు ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాలు వారికి మరింత ఆత్మవిశ్వాసాన్ని కల్పిస్తున్నాయని అన్నారు. ఆంధ్రప్రదేశ్ విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సహాయ సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ నేతృత్వంలోని కమిటీ పారదర్శకంగా అర్హులను ఎంపిక చేసింది. ఇందులో భాగంగా ప్రజావేదికలో పది మంది విభిన్న ప్రతిభావంతులకు ట్రై స్కూటీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు, మాజీ మంత్రి, స్థానిక సంస్థల ఎన్నికల జిల్లా ఇంచార్జ్ ఏరాసు ప్రతాప్ రెడ్డి, అధికారులు, టీడీపీ నాయకులతో కలిసి పూల నాగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పూల నాగరాజు మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులు ఎవరి మీదా ఆధారపడకుండా తమ పనులను తాము చేసుకునేలా అవసరమైన సహాయాన్ని అందించడం ప్రభుత్వ బాధ్యతగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భావిస్తున్నారని తెలిపారు. ట్రై స్కూటీల వంటి సహాయ పరికరాలు వారికి కేవలం వాహనాలు మాత్రమే కాకుండా స్వావలంబనకు, ఆత్మగౌరవానికి ప్రతీకలుగా నిలుస్తాయని అన్నారు. సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా ప్రభుత్వం పారదర్శక విధానాన్ని అవలంబిస్తోందని చెప్పారు. కులం, మతం, ప్రాంతం, పార్టీ అనే తేడాలు లేకుండా అర్హతను ప్రామాణికంగా తీసుకుని సంక్షేమ ఫలాలను అందిస్తున్నామని తెలిపారు. సంక్షేమానికి నాంది పలికిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని పూల నాగరాజు అన్నారు. పేదలు, బడుగు బలహీన వర్గాలు, వృద్ధులు, మహిళలు, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి టీడీపీ ప్రభుత్వాలు నిరంతరం ప్రాధాన్యత ఇస్తూ వచ్చాయని గుర్తుచేశారు. ఎన్టీఆర్ ప్రారంభించిన సంక్షేమ స్ఫూర్తిని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరింత ముందుకు తీసుకెళ్తున్నారని పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల ప్రయోజనం అందేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. విభిన్న ప్రతిభావంతులు కూడా సమాజంలోని ఇతరులతో సమానంగా అన్ని రంగాల్లో ముందుకు సాగాలని, వారికి ప్రభుత్వం, అధికారులు, ప్రజాప్రతినిధులు, సమాజం అండగా నిలవాలని పూల నాగరాజు ఆకాంక్షించారు. వారికి అవసరమైన సహాయ వరికరాలను అందించడం ద్వారా వారి దైనందిన జీవితం మరింత సులభతరం అవుతుందని అన్నారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయం కోసం కూటమి ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా టీడీపీ నాయకత్వం కృషి చేస్తుందని పూల నాగరాజు స్పష్టం చేశారు.

